తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 299 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం ఫిబ్రవరి 06, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur









## కుంభమేళాకు పోటెత్తుతున్న
# భక్తజనం

● పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ వివరాలు 2లో

# ఢిల్లీ ఎన్నికల్లో ఓటేసిన ప్రముఖులు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవ్వగా,తొలి గంటల్లోనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న ఓటింగ్ లో 1.56 కోట్లమందికి పైగా ఢిల్లీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ,భాజపా,కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోతూ నెలకొంది.ఓటింగ్ నేపథ్యంలో ఎలాంటి ఆవాంచియా ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.30వేళ మంది పోలీసులు,230 కంపెనీల పారామిలిటరీ బలగాలను మోహరించారు. **ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు వీరే** దేశ ప్రధమ పౌరులు ద్రౌపది ముర్ము రాష్ట్రపతి ఎస్టేట్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.కాంగ్రెస్ ఎంపీ, లోకసభలోప్రతిపక్ష నేత రాహుల్గాంధీ నిర్మాణ్ భవన్ లో ఓటు వేశారు.–విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్,ఆయన సతీమణి తుగ్లక్ క్రెసెంట్లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.–కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి,ఆయన సతీమణి లక్ష్మి పూరి,ఇతర కుటుంబసభ్యులు ఆనంద్ నికేతన్ లో ఓటు వేశారు.–దివంగత నేత సుష్మాస్వరాజ్ కుమార్తె,భాజపా ఎంపీ బాన్సురి స్వరాజ్ జనపథ్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది,నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే.త్రిపాఠి కే కామ్రాజ్ లేన్ లో ఓటు వేశారు.–ఆఫ్ సీనియర్ నేత మనీష్ సిసోదియా,తన సతీమణి సీమాతో కలిసి న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఢిల్లీ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా రాజ్ నివాస్ మార్గ్ లో,ముఖ్యమంత్రి అతిశీ కాల్కాజి లో ఓటు వేశారు.



# గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

● కోటి రూపాయాల నజరానా ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూ.ల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

- 12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

## బిసి కులగణన సర్వే
# తప్పుల తడక

- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..

**హైదరాబాద్,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి



వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట వివరాలు 2లో

## కుల గణనలో పాల్గొనని వాళ్లు
# మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి



**హైదరాబాద్,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** కులగణన సర్వే విజయవం తంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. వివరాలు 2లో

## రాష్ట్రపతి ముర్ముపై సోనియా గాంధీ
# వివాదాస్పద వ్యాఖ్యలు

● ప్రివిలేజ్ నోటీసులిచ్చిన బీజేపీ ఎంపీలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. అధికార, విపక్షపార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే.. పార్లమెంట్ బడ్జెట్ 2025 సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఈ వ్యాఖ్యలపై జాతీయ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీజేపీ సహా ఎన్డీఏ పార్టీలు సోనియా గాంధీని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై 21 మంది బిజెపి వివరాలు 2లో

# పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు

- నిరసన స్వరాలకు పిసిసి చీఫ్ హెచ్చరిక



**హైదరాబాద్,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** కాంగ్రెస్‌లో ఎంతటి వారైనా పార్టీ నియమాలకు కట్టుబడి ఉండాల్సిందేనని, పార్టీ నియమాలు పాటించని వారిపై చర్యలు ఉంటాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. గీతదాటితే ఉపేక్షించబోమని అన్నారు. పార్టీ నియమాలు అందరికీ ఒక్కటేనని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు 2లో

## మళ్లీ స్పీడ్ పెంచిన
# హైడ్రా

- ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక ంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. పీసీసీ కమిటీలో 50-60 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉంటారని తెలిపారు. మెజార్టీలుగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా న్యాయం జరగటం లేదన్నారు.'కులగణన సర్వే కోసం బీసీ సంఘాలు చాలా ఏళ్లు ఎదురుచూశాయి. గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాలి. భవిష్యత్‌లో జరిగే జనాభా గణనలోనూ కులగణన అంశాన్ని చేర్చాలి. కేంద్రం చేసే జనగణనలో కులగణన కూడా చేస్తానని భాజపా చెప్పాలి. రాష్ట్రంలో 3.66 శాతం మంది మాత్రమే సర్వేలో పాల్గొనలేదు. వివరాలు ఇవ్వనివారు హైదరాబాద్‌లోనే ఎక్కువగా ఉన్నారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్రమూ చేయని ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేసింది. చేసిన వారిని అభినందించాల్సింది పోయి దుష్ప్రచారం చేస్తున్నారు' అని మండిపడ్డారు.

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):**రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్‌స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్‌స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకోని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు 82 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు గుర్తించిన 1690.26 కిలోమీటర్ల రోడ్ల రిపేర్ల పనులను వెంటనే ప్రారంభించేలా టెండర్ పూర్వపక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రూల్స్ పక్రియ పూర్తి చేసి ఇప్పటికే ఏఈఈ లను డీఈఈలుగా ప్రమోషన్లు ఇచ్చామని, ఈ నెలాఖరుకల్లా డీఈఈ, ఈఈ, ఎస్ఈ లకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా కసరత్తు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందన, సీఈ (అడ్మిన్) తిరుమల, సీఈ (స్టేట్ రోడ్స్) మోహన్ నాయక్, వివిధ జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లు ఇతర అధికారులు.



# బిసి కులగణన సర్వే తప్పుల తడక

(మొదటి పేజీ తరువాయి)

చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్లు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్తావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మిరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్దాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

# రాష్ట్రపతి ముర్ముపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు పార్లమెంటులో ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. ఈ సంఘటన తర్వాత, రాష్ట్రపతి గిరిజన వర్గానికి చెందినవారు కాబట్టి ఆమెను కాంగ్రెస్ సహిం చలేకపోతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. దేశంలోని అత్యున్నత పదవిలో ఒక సాధారణ, పేదచ గిరిజన మహిళను సహించడంలో, గౌరవించడంలో కాంగ్రెస్ ఉన్నత వర్గాలకు అసౌకర్యంగా ఉందని బిజెపి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు విమర్శిస్తున్నాయి.. అయితే, కాంగ్రెస్ దీనిని బిజెపి కుట్రగా అభివర్ణించింది.వాస్తవానికి బడ్జెట్ సమావేశాలు.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి.. రాష్ట్రపతి ముర్ము ప్రసంగంపై సోనియా గాంధీ మీడియా వేదికగా స్పందిస్తూ..“ రాష్ట్రపతి చివరి నాటికి చాలా అలసిపోయారు.. ఆమె మాట్లాడలేకపోయారు.. పూర్ ఉమెన్” అంటూ పేర్కొన్నార. సోనియా గాంధీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత గందరగోళం చెలరేగింది. **అవమానకరమైన వ్యాఖ్యలుగా అభివర్ణించిన రాష్ట్రపతి భవన్...** సోనియా గాంధీ ప్రకటన తర్వాత, రాష్ట్రపతి భవన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.. సోనియా గాంధీ ఆ వ్యాఖ్యలను అవమానకరమైనదిగా, రాష్ట్రపతి పదవి గౌరవానికి హాని కలిగించేదిగా అభివర్ణించింది సత్యం కంటే గొప్పది ఏదీ లేదని రాష్ట్రపతి భవన్ పేర్కొంది.. రాష్ట్రపతి ఏ సమయంలోనూ అలసిపోయినట్లు కనిపించలేదు. నిజానికి, ఆమె తన ప్రసంగంలో చేసినట్లుగా, అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడటంలో ఎప్పుడూ అలసిపోమని ఆమె నమ్ము తారు ఈ నాయకులకు హిందీ వంటి భారతీయ భాషల జాతీయాలు, ఉపన్యాసాలు తెలియక పోవచ్చు.. అందువల్ల వారు తప్పుడు అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారని రాష్ట్రపతి కార్యాలయం విశ్వసిస్తోంది. ఏదేమైనా, ఇలాంటి వ్యాఖ్యలు చెడు అభిరుచి గలవి.. దురదృష్టకరం, పూర్తిగా ఆమోద యోగ్యం కానివి.. అంటూ పేర్కొంది.సభలో మాట్లాడిన ప్రధాని మోదీ..కాంగ్రెస్ రాజకుటుంబం రాష్ట్రపతిని అవమానించేలా వ్యవహరించిందని మోడీ అన్నారు. గిరిజనుల గురించి కాంగ్రెస్ ఏమనుకుంటుందో మరోసారి చూపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పూర్ ఉమెన్ (పేద మహిళ) అని పిలిచి సోనియా గాంధీ గిరిజనులను అవమానించారు.. అంటూ మోదీ పేర్కొన్నారు. గతంలో కూడా నోరు జారిన కాంగ్రెస్ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి.జూలై 2024లో.. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపత్ని అంటూ సంబోధించారు. ఆమెను 'రాష్ట్రపత్ని' అని సంబోధించినప్పుడు సభ లోపల, వెలుపల తీవ్ర గందరగోళం చెలరేగింది. ఆ సమయంలో కూడా, ముర్ము గిరిజన సమాజం నుంచి వచ్చారని%ఔ% అందుకే కాంగ్రెస్ ఆమెను ఉద్దేశపూర్వకంగా అవమానిస్తోందని బిజెపి ఆరోపించింది. అధిర్ రంజన్ చౌదరిపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది.. అతని ప్రకటన గిరిజన సమాజంలోని అత్యున్నత స్థాయి మహిళను అవమానించిందని పేర్కొంది. అయితే, చౌదరి తన పేలవమైన హిందీని ఉటంకిస్తూ క్షమాపణలు చెప్పారు.. కానీ అతని నేపథ్యం కారణంగా కాంగ్రెస్ ఇలా తరచూ చేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి

# హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

- 12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్,05(తెలుగు వెలుగు):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలూ సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులకు సహక రించాలని, సాక్షులను ప్రభావితం చేయె?ద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.



# కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

- ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత



**హైదరాబాద్,05(తెలుగు వెలుగు):**కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారు జామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంట నే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

## దుర్గమ్మ తల్లికి హరిద్రాభిషేకం



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం అనపర్తి పాతవూరులోని బాపనమ్మ ఆలయం రోడ్ శివారున గల శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ 21వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా అత్యంత వైభవంగా హరిద్రాభిషేకం నిర్వహించారు.బుధవారం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నదీ జలాలతో అమ్మవారికి హరిద్రాభిషేకం నిర్వహించడం జరిగింది.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపుకు తరలి వెళ్లిన భూపతిపూర్ భక్తులు



**తెలుగు వెలుగు ప్రతినిధి, జగిత్యాల జిల్లా:** ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమానికి మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన గోనె రాములు ఆధ్వర్యంలోని భక్తజన బృందం తరలి వెళ్లారు.స్వామివారి సేవా కార్యక్రమంలో భాగంగా హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆహ్వానం రాగా,భక్తులు అందరం కలిసి తరలి వెళ్లినట్లు రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు రొండ్ల రమేష్,రొండ్ల లక్ష్మి,కామణి పుష్ప, మూడపల్లి రాజేందర్,మాసపాట రాజేందర్,మాసపాట మంజుల,నక్క ప్రణిత,యెరవెల్లి గంగవ్వ,పిట్టల రాజేష్,మండల లక్ష్మి,రాసమల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన శ్రీ పరంకుశం పెద్ద నరసయ్య గారు అకాల మరణం చెందడం వలన వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మూట పెల్లి జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ బృందం సభ్యులు వారి కుమారుడికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో మూటపల్లి జై భీమ్ హెల్పింగ్ అండ్ బృందం సభ్యులందరూ పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక

### గ్రామాల్లో అంటరానితనం కొనసాగడం బాధాకరం

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల్ల భూమేశ్వర్

**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** స్వతంత్రం వచ్చిన 77సంత్సరాలు అయ్యినప్పటికీ దళితుల కోసం రాజ్యాంగంలో – పొందుపరిచిన రాజ్యాంగ హక్కులు నేటికి దళితలకు అందని ద్రాక్షగానే మిగిలాయాని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల్ల భూమేశ్వర్ అన్నారు.ఎండపల్లి మండల కేంద్రంలో బుధవారం నూతన కమిటి ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా మంతెన క్రాంతి, ఉపాధ్యక్షులు కనుకుంట్ల మల్లేశం, కిరణ్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల శంకరయ్య, సంయుక్త కార్యదర్శులు మంతెన రాజేష్, అనిల్, కోశాధికారి కొరవేణి రాజు,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దళితుల హత్యలు మహిళలపై హత్యాచారలు అరికట్టడంలో రాష్ట్ర కేంద్రం ప్రభుత్వలు విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. దళితులకు రక్షణ కల్పించలని ప్రభుత్వన్ని కోరారు. గ్రామాల్లో ఇప్పటికి అంటరానితనం కొనసాగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మంతెన రాజు, మంతెన స్వామి, కనుకుంట్ల రమేష్, రాజు, చెన్న అంజి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై మాట నిలుపుకున్న

# ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం..

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, శేరిలింగంపల్లి:** స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% సీట్లిచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు సమాజంలో అన్ని వర్గాలకు మేలు చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేకు పూనుకుంది.దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించినందుకు డప్పులు కొట్టి కృతజ్ఞతలు తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సామాజిక,ఆర్థిక, విద్యా,ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) సర్వేకు మరియు జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ నివేదికలోని కీలకమైన మూడు అంశాలకు మంత్రిమండలిలో ఆమోదించి,శాసనసభలో ప్రకటన చేసిన నేపథ్యంలో ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీసీ,ఎస్సీ,ఓసి,ఎస్టీ,మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రివర్గానికి శుభాకాంక్షలు,అభినందనలు,ధన్యవాదాలు తెలియజేశారు.రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ ,మల్లికార్జున్ ఖర్గే ,కేసి వేణుగోపాల్ ,దిపాదాస్ మున్షీ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి





బట్టి విక్రమార్క ,శ్రీ.పొన్నం ప్రభాకర్ మంత్రులుకు,వివిధ పార్టీల ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు,కాంగ్రెస్ పార్టీ ఎవరికి వ్యతిరేకం కాదు..అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నకే,బడుగు బలహీన వర్గాలు సామాజిక,రాజకీయ,ఉద్యోగాల్లో ఎదగాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు.ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని,మాట ఇచ్చి చేసి చూపే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని,అభివృదే ప్రధాన లక్ష్యంగా,ప్రజలకు,మైనార్టీలకు,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని తెలిపారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే ద్వారా బడుగు బలహీన వర్గాలకు మెమెంతో మాకంతా అన్న విధంగా తెలంగాణ శాసనసభ కులగణన ఆమోదించించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు రాములు గౌడ్,బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్, కనకమామిడి నరందేర్ గౌడ్,శేఖర్ ముదిరాజ్,మన్నెపల్లి సాంబశివరావు,ఉరిటీ వెంకట్ రావు,ప్రభాకర్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,వల్లపు సురేందర్,రాజేందర్ గౌడ్,పట్వారీ శశిధర్,గఫర్, విజయభాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,శ్యామ్, కృష్ణ,శ్రీనివాస్ గౌడ్,జహంగీర్,యాదయ్య,రవి కుమార్, రామచందర్, యాలమంచి ఉదయ్ కిరణ్,సత్తి రెడ్డి,పద్మ రావు, నాయిామ్,రాజేష్,యాదగిరి,వెంకటేష్,హనుమంతు,జవీద్,శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, భరత్,బాలరాజు ముదిరాజ్,సత్యనారాయణ యాదవ్, కృష్ణ యాదవ్,అస్లాం,శివ గౌడ్,జగదీష్,నర్సింహ రాజు,జంగిర్, సురేష్ గౌడ్,కార్తిక్ గౌడ్,ఖాజా,గోపాల్ నాయక్,చంద్రమౌళి, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్,ఆదిత్య ముదిరాజ్,మధు,వెంకటేష్ ముదిరాజ్,మహిళలు సునీత రెడ్డి,కల్పన ఏకాంత్ గౌడ్,లక్ష్మి,శిరీష సతుర్,జయ, శివాని,శాంత, సావిత్రి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

## ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో 531 కిలోమీటర్ల

# రహదారి అభివృద్ధి: కలెక్టర్ ప్రశాంతి

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** తూర్పు గోదావరి జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 99 గుంతలు లేని రహదారులు పనులకు చెందిన 531.60 కిలో మీటర్ల మేర పనులను రూ.22 కోట్ల 65 లక్షల 90 వేలుతో చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కు చెందిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం పరిధిలో ప్రతిపాదించిన 99 పనులకు సంబంధించి 530.060 కిలో మీటర్ల రూ. 21 కోట్ల 11 లక్షల పనులు పురోగతిలో ఉన్నాయని, వాటిలో ఇప్పటి వరకు రూ.10 కోట్ల 57 లక్షలతో చేపట్టిన 55 పనులు పూర్తి చేశామని తెలిపారు. ఫిబ్రవరి 15 వ తేదీ నాటికి నూరుశాతం పనులను పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చెయ్యడం జరిగిందని తెలిపారు. **నియోజకవర్గాల వారీగా :** అనపర్తి నియోజక వర్గంలో 82.592 కిలో మీటర్ల పనులను రూ. 3 కోట్ల 39 లక్షలతో మంజూరు చేయగా 71.972 కి మీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.రాజమహేంద్రవరం అర్బన్ నియోజక వర్గంలో 4.695 కిలో మీటర్ల పనులను రూ. 29 లక్షలతో మంజూరు చేయగా నూరుశాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. రాజానగరం నియోజక వర్గంలో 138.41 కిలో మీటర్ల పనులను రూ.5 కోట్ల 57 లక్షలతో మంజూరు చేయగా 83.31 కి మీ పనులు పూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గంలో 119.246 కిలో మీటర్ల పనులను రూ. 5 కోట్ల 88 లక్షలతో మంజూరు చేయగా 97.330 కి మీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.జగ్గంపేట నియోజక వర్గం గోకవరం మండలంలో 13.400 కిలో మీటర్ల పనులను రూ. 74 లక్షలతో మంజూరు చేయగా 4 కి మీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.కొవ్వూరు నియోజక వర్గంలో 37.961 కిలో మీటర్ల పనులను రూ. ఒక కోటి 67 లక్షలు మంజూరు చేయగా 26.721 కి మీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.నిడదవోలు నియోజక వర్గంలో 51.598 కిలో మీటర్ల పనులను రూ. 2 కోట్ల 94 లక్షలతో మంజూరు చేయగా 40.048 కి మీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.గోపాలపురం నియోజక వర్గంలో 82.158 కిలో మీటర్ల పనులను రూ. 2 కోట్ల 17 లక్షలతో మంజూరు చేయగా 45.400 కి మీ పనులు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలపడం జరిగింది.



## బీసీ కుల గణన, ఎస్సీల వర్గీకరణ నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయి: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభరత్

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 05: తెలుగు వెలుగు:** మొన్న శాసనసభలో రెండు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న విషయం మనకు తెలిసిందే. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న బిసి కులఘననను, ఎస్సీల వర్గీకరణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ అన్నారు. బుధవారం ఆమె పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ సమాజంలో రెండు ప్రధాన వర్గాలు బిసిలు, ఎస్సీలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కులఘనన, వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు అన్ని గ్రామాలలో, మండలాలలో, నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున సంబరాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ దామోదర్ రాజా నర్సింహ, సభ్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి లకు ధన్యవాదాలు తెలిపారు.కార్యకర్తలు, నాయకులు, బిసి, ఎస్సీ వర్గాలు కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని శ్రీజ్యోతి బీమ్ భరత్ కోరారు.



## న్యాయవాది ఎస్గి కిషన్ రావు అంత్యక్రియల్లో పాల్గొన్నా నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 05:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్దా మండలం ఎస్గి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది కిషన్ రావు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని, ఈరోజు వారి స్వగ్రామం ఎస్గి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నా నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ వారి భౌతిక దేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.వారితో ఎంఐఎం నాయకులు మజర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత కంటి వైద్య శిబిరం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ సౌజన్యంతో శ్రీ అయ్యప్ప సేవా సమితి సదాశివపేట నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ కీర్తిశేషులు నరసింహ రావు గురుస్వామి, ఓదెల ప్రభు గురుస్వామి, ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం లో సదాశివపేట పట్టణ మరియు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు 200 మంది వరకు కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు.ఈ కంటి పరీక్షలు చేయించుకొని అవసరం ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని, ఉచిత కంటి పరీక్షల్లో అవసరం ఉన్నవారికి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోనే శంకర్ గురు స్వామి, కార్యదర్శి ఓదెల విలాస్, ఉపాధ్యక్షులు ఆర్ఐ సుధాకర్ గురుస్వామి, రవీందర్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్టియు చేయూత



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ క్రియాశీల సభ్యులు లొత్తునుర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఉప్పరి గంగయ్య (స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రం) ఇటీవల అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు సంఘ బాధ్యతగా కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందించారు. బుధవారం ఒక లక్ష రూపాయల చెక్కును పి ఆర్ టియు టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిన పల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డిలు గంగయ్య కుటుంబానికి అందించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, చీటి భూపతి రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నరేందర్, గొల్లప ల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్, జగిత్యాల రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి విజయ్ రావులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు జర్నలిస్ట్ డైరీ అందజేత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. రూపొందించిన నూతన సంవత్సర డైరీని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు శివశంకర్ రావులకు అందించిన జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాయినాథ్ జీ.వి శ్రీని వాస్, శ్రీధర్ రెడ్డి, నర్సింలు, కసిని శ్రీకాంత్, జర్నలిస్టులు విజ యరాజు, లక్ష్మణ్, బొట్టు యాదగిరి, పి.వి రావు, పాల్గొన్నారు.

## రాయికల్‌లో దుకాణాలు, హొటళ్లలో తనిఖీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మున్సిపల్ సిబ్బంది బుధవారం పలు దుకాణాలు, హొటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహి ంచారు. ప్లాస్టిక్ వినియోగిస్తున్న మరియు విక్రయిస్తున్న వ్యాపార స్థులకు జరిమానాలు విధించడంతో పాటు, సరఫరా చేస్తున్న వాహనంలో ఉన్న ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు.అదనంగా, హొటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ డి. సురేష్, జవాన్ వినయ్ మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## బేటి బచావో! బేటి పడావో!! కొడిమ్యాల మండల స్థాయి క్రీడా పోటీలు విజయవంతం

● క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణించాలి: ఎంఈఓ శ్రీనివాస్



**కొడిమ్యాలక:ఫిబ్రవరి5(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండల స్థాయి అండర్-18 బాలికల క్రీడా ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయి.స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం రోజున కొడిమ్యాల మండల స్థాయి కబడ్డీ, కోకో,వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడా ఎంపిక పోటీలు ఏ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండలంలోని అన్ని పాఠశాలల్లో పాఠశాలల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకుని,నేడు కొడిమ్యాల మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిణిలను ఎంఈఓ అభినందించారు.ఈ ఎంపిక పోటీలకు 6 జట్లు జడ్పిహెచ్ఎస్ బాలికలు కొడిమ్యాల,జెడ్పిహెచ్ఎస్ నాచుపల్లి,జడ్పిహెచ్ఎస్ నమిలికొండ,కేజీబీవీ కొడిమ్యాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల పాఠశాలల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు.మండల స్థాయి పోటీలలో రాణించిన క్రీడాకారుణిలను జిల్లా స్థాయికి పంపించనున్నట్లు నిర్వాహకులు ఎస్జిఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య తెలిపారు.కబడ్డీలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొడిమ్యాల,ద్వితీయ స్థానం ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల,కోకో లో టీజీ ఎంఎస్ కొడిమ్యాల ప్రథమ,జెడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ద్వితీయ స్థానాలు సాధించాయి.వాలీబాల్ లో జడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ప్రథమ, టిజిఎం ఎస్ కొడిమ్యాల ద్వితీయ స్థానాలు సాధించాయి.100 మీటర్ల రన్నింగ్ పోటీలో ప్రథమ ఎం. పల్లవి,ద్వితీయ ఐ.అఖిల,తృతీయ ఎం.ప్రవళికలు కొడిమ్యాల బాలికల పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ.శ్రీనివాస్,హెచ్ ఎం.ఎ విజయేంద్ర,ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య,ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య,శివకృష్ణ,గంగాజల, తిరుపతిరెడ్డి,అంజయ్య,సంపత్ కుమార్,లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, కుల గణనను ఆమోదించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

● ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా:** గత ముప్పై సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు ఉద్యమిస్తున్న మాదిగల పోరాటాలు ఫలించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి కుల గణనను ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం కోరుట్లలోని టిపిఎస్ జేఏసీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను అమోదించిన ప్రభుత్వం ఎస్సీ 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసిందని, బిసి కల గణన సర్వే ను కూడా అమోదం తెలుపుడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి కి నిదర్శనమని వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గీకరణ అమలు చేయాలని పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన పిలుపు బాగ పనిచేసిందని, దేశ వ్యాప్తంగా వర్గీకరణ అములు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేట భాస్కర్ స్పష్టం చేశారు. ఈసమావేశంలో టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, రైతు విబాగం అద్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా ఉపాద్యక్షులు బండారి శంకర్, షాహిద్ మహ్మద్ షేక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, అధికార ప్రతినిధి చిర్ర చందు, పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్ నాయకులు పోగుల శేఖర్,గణేష్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దావోస్ పర్యటనతో పరిశ్రమల ఏర్పాటుకు సుముఖత: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు – వెలుగు, తూ.గో జిల్లా బ్యూరో (అనపర్తి):** సిఎం చంద్రబాబు, లోకేష్ దావోస్ పర్యటనతో అనేకమంది పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సుముఖం వ్యక్తం చేసిన విషయం అందరికీ తెలిసిందే అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని చెప్పడం జరిగిందో ఆ విధంగానే దావోస్ పర్యటన ఉపయోగపడిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పెదపూడి మండలం గొల్లల మామిడాడ డి ఎల్ ఆర్ కళాశాలలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ప్రసంగించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పారిశ్రామి కవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి భయపడే పరిస్థితి చూశామని అటువంటి పరిస్థితుల నుండి పారిశ్రామికవేత్తలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ వారిని ఆహ్వానించి పరిశ్రమల ఏర్పాటుకు చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ అనుభవం కలిగిన అదేవిధంగా ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత కానీ చంద్రబాబు పర్యటన విజయవంతంగా నిర్వహించడంలో పేరాబత్తుల రాజశేఖరం కీలక పాత్ర వహిస్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, ఎన్ డి ఏ నేతలు, ఎం ఎల్ సి ఓటర్లు, అధ్యాపకులు, ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళిత హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక

● గ్రామాల్లో అంటరానితనం కొనసాగడం బాధాకరం: డిఎచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల్ల భూమేశ్వర్



**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా:** స్వతంత్రం వచ్చిన 77సంత్సరాలు అయ్యినప్పటికీ దళితుల కోసం రాజ్యాంగంలో - పొందుపరిచిన రాజ్యాంగ హక్కులు నేటికి దళితలకు అందని ద్రాక్షగానే మిగిలాయాని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల్ల భూమేశ్వర్ అన్నారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో బుధవారం డి ఎచ్ పి ఎస్ నూతన కమిటి ఎన్నికల కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్ హాజరైనారు.కమిటీ అధ్యక్షులుగా మంతెన క్రాంతి, ఉపాధ్యక్షులు కనుకుంట్ల మల్లేశం, కిరణ్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల శంకరయ్య, సంయుక్త కార్యదర్శులు మంతెన రాజేష్, అనిల్, కోశాధికారి కొరవేణి రాజు,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల హత్యలు మహిళలపై హత్యాచారలు అరికట్టడంలో రాష్ట్ర కేంద్రం ప్రభుత్వలు విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. దళితులకు రక్షణ కల్పించలని ప్రభుత్వన్ని కోరారు. గ్రామాల్లో ఇప్పటికి అంటరానితనం కొనసాగడం బాధాకరమని ఆవేదన చెందారు. ప్రైవెట్ రంగాలలో దళితులకు రిజర్వేషన్ కల్పించాలని వ్యాఖ్యనించారు. దళితుల రక్షకాకోసం ప్రత్యేక చట్ట తేవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి మంతెన రాజు, మంతెన స్వామి, కనుకుంట్ల రమేష్, రాజు, చెన్న అంజి, సత్తయ్య పాల్గొన్నారు.

## యువ సైన్యం సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 05:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో బుధవారం రోజున యువ సైన్యం సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. బి. బస్వరాజ్, మెండే సంతోష్, లొండే నర్సింలు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్వంత్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే కాకుండా, చెట్లను పెంచి పర్యావరణాన్ని సమతుల్యంగా కాపాడుకోవాలి. రానున్నా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి "అని అన్నారు.ర్యాలీలో విద్యార్థులతో పాటు పాఠశాల అధ్యాపకులు సుభాష్, లిటిల్ స్టార్ పాఠశాల ప్రధానోపాధ్యా యలు చంద్రకాంత్ గౌడ్, యువ సైన్యం సభ్యులు మెండే సంతోష్ రెడ్డి, అనిల్, రవి, జ్ఞాన వికాస్ స్కూల్ అధ్యాపకులు శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, యువత పర్యావరణ పరిరక్షణలో ముందుండడం సంతోషకరమని ప్రశంసించారు.

## కిషన్ రావ్ అడ్వకేట్ గారి భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

● పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 05:** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్దా మండల పరిధిలోని ఎస్గి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది కిషన్ రావు కొద్దీ రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రి లో చికిత్స పొందుతు మృతి చెందిన విషయం తెలుసుకోనీ ఈరోజు వారి స్వగ్రామం అయిన ఎస్గిలో కిషన్ రావ్ సీనియర్ న్యాయవాది అంత్యక్రియలో పాల్గొన్నా శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, కిషన్ రావ్ భౌతిక దేహాన్ని నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించినారు.వారితో పాటు మాజీ ఎంపీటీసీ ముంతాజ్. మాజీ సర్పంచ్ గుండెరావ్ పాటిల్. మనీష్ పాటిల్ సిర్గాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు . అంజిరెడ్డి పిఎస్ సిఎస్ వైస్ చేర్మెన్. బి రాజు. రహీమ్. పండరి .ప్రకాష్ పటెల్.బాబు. తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా..సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు..









**• నిషేధిత పొగాకు ఉత్పత్తులు కలిగి ఉన్న 12 పాన్ షాప్‌లపై కేసులు నమోదు..**

**• జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ.. సత్:ఫలితాలను రాబట్టడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్. ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు లోకల్ పోలీసులు 6-బృందాలుగా ఏర్పడి సంగారెడ్డి పట్టణ, రూరల్, పటాన్ చెర్వు, పుల్కల్ పోలీసు స్టేషన్ల పరిదిలో మరియు సంగారెడ్డి X-రోడ్డు నుండి ముత్తంగి X-రోడ్డు వరకు గల వివిధ పాన్ షాప్ లపై దాడులు నిర్వహించి, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ప్రభుత్వంచే నిషేధించబడిన నిషేధిత పొగాకు ఉత్పత్తులు మరియు హుక్కా సామాగ్రిని స్వాధీనం చేసుకొని, షాప్ యజమానులపై మొత్తం 12 కేసులను నమోదు చేయడం జరిగగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా.. జిల్లాలో ఎవరైనా నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గంజాయి సాగు లేదా ఇతర మాదకద్రవ్యాలను అక్రమ రవాణా చేసిన అమ్ముతున్నట్లు గుర్తించినట్లైతే S-Nab (సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్) సెల్ నెంబర్ 8712656777 కు సమాచారం ఇవ్వండి, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# నాగూర్ కే గ్రామంలో వాటర్ షేడ్ సంస్థ ఆధ్వర్యంలో సోలార్ పంపిణీ కార్యక్రమం

**• రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులకు ఎంతో మేలు ఏఈఓ సంతోష్**







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 05:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని నాగూర్ కే గ్రామంలో ఎఫ్ పి ఓ గురించి రైతులకి అవగాహన కల్పించిన వ్యవసాయ విస్థిర్ణాధికారి సంతోష్, ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రైతులకి ఎఫ్ పి ఓ,గూర్చి, పూర్తిగా రైతన్నలకు సమాచారాన్ని తెలిపి రైతులు ఎఫ్ పి ఓ నీ ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.వ్యవసాయంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పిఓ) ప్రాముఖ్యత చాలా కీలకం,ఈ సంస్థలు రైతులకు,ముఖ్యంగా చిన్న రైతులకు, వారి వనరులను సమీకరించడం, మార్కెట్ యాక్సెస్ను మెరుగుపరచడం,వివిధ సహాయ సేవలను అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడంలో కీలకమైన సాధనాలుగా పనిచేస్తాయి.రైతుల సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో, గ్రామీణాభివృద్ధిని పెంపొందించడంలో స్థిరమైన వ్యవసాయ తులను ప్రోత్సహించడంలో ఎఫ్ పిఓ పాత్ర పోషిస్తాయి.సమిష్టి చర్య,సహకార సూత్రాల ద్వారా, ఎఫ్ పి ఓ స్ రైతులకు క్రెడిట్, ఇన్పుట్లు,సాంకేతికత మార్కెట్ సమాచారానికి పరిమిత ప్రాప్యత వంటి సవాళ్లను అధిగమించడానికి వీలు కల్పిస్తాయి. ఎఫ్ పిఓ వ్యవసాయ రంగంలో సమ్మిళిత వృద్ధి, స్థితిస్థాపకత శ్రేయస్సు వైపు ఒక మార్గాన్ని సూచిస్తాయి.వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేసే రైతులు సమూహాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎఫ్ పి ఓ లు ఏర్పడతాయి. వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి,మార్కెటింగ్లో సమిష్టిగా పనిచేయడానికి ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేసుకుంటారు.ఎఫ్ పి ఓ ల ప్రయోజనాలు :వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి,మార్కెటింగ్లో సమిష్టిగా పనిచేయడంపరపతి ప్రయోజనాలు పొందడం,కొత్తగా వ్యాపారాలు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం పొందడం,ఎఫ్ పి ఓ లను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలను అమలు చేస్తుందని అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం ఎఫ్ పి ఓ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అవసరాలను తీర్చడంలో సహాయపడే సేవలు కార్యకలాపాలను అందిస్తుందని విత్తనాలు ,ఎరువులు పురుగు మందులు వంటి నాణ్యమైన ఉత్పత్తి ఇన్పుట్లను ( హెూల్ సేల్ ) టోకు ధరకు సరఫరా చేయడం. తక్కువ ఖర్చుతో శుభ్రపరచడం,గ్రేడింగ్ ప్యాకింగ్, నిల్వ లాజిస్టిక్స్ వంటి విలువ జోడింపు సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. స్ప్రింక్లర్లు,కల్టివేటర్లు, హార్వెస్టర్లు మొదలైన యంత్రాలతో పాటు మౌలిక సదుపాయాలను అద్దెకు కొనుగోలుకు ఇస్తారు. ఉత్పత్తులు,డిమాండ్లు, ధోరణులు,ధరల హెచ్చుతగ్గులు,ప్రభుత్వ నిబంధనలు మొదలైన వాటిపై మార్కెట్ సమాచారాన్ని సభ్యులతో పంచుకోవడం సులభతరం చేస్తుందని అన్నారు.దాని సభ్యుల నుంచి ఉత్పత్తులను సమీకరించడం ద్వారా పెద్ద మార్కెట్లను చేరుకోవడానికి ఎగుమతి ఎంపికలను పొందడంలో సహాయ పడుతుందని అన్నారు.నమోదుకాని సంస్థలతో పోలిస్తే పెద్ద మెరుగైన క్రెడిట్ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి నమోదుకాని సంస్థలతో పోలిస్తే పెద్ద మెరుగైన క్రెడిట్ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఒక ఎఫ్ పి ఓ సభ్యుల నుంచి డిపాజిట్లను స్థిర లేదా పునరావృత డిపాజిట్ల రూపంలో స్వీకరించి,వాటిని సరసమైన వడ్డీ రేటుకు రుణాలుగా పంపిణీ చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

# రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి కూకట్పల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు కూకట్పల్లి లోని రాందేవ్ ఆస్పత్రి వారు శు భవార్త తెలియజేస్తున్నారు. ఈ ఆదివారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు, జంట నగరాలలో నడుము, మరియు వెన్నుముక సమస్యల నిపుణులైన ప్రముఖ డాక్టర్ హిమాన్ను ప్రసాద్ గారిచే రాందేవరావు హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ క్యాంపు నందు డాక్టర్ ను సంప్రదించి ఎక్రే మరియు బిఎండి, న్యూరోపతి టెస్ట్, సి బి పి, ఈ ఎస్ ఆర్, సి ఆర్ పి, ఎస్ ఆర్. యూరిక్, ఆసిడ్, ఎస్ ఆర్ ఆర్ ఐ టి బి12 డి, ఆర్ ఏ ఫ్యాక్టర్ డాక్టర్ గారి సలహా మేరకు ఉచితంగా చికిత్స చేయబడును. డాక్టర్ సలహా మేరకు సిటీ స్కాన్ 2000, ఎమ్మార్పీ స్కాన్ 2000 కు చేయబడును. ఈ సదవకాశాన్ని వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారందరూ వినియోగించుకోవాల్సింది గా కోరుతూ ఉచిత శిబిరం నందు అనుభవజ్ఞులైన ఫిజియోథెరఫీ డాక్టర్ పవన్ తో ఫిజియోథెరపీ చికిత్స చేయబడునని రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఎన్ యోబు తెలిపారు. బాధపడుతున్న వారికి చికిత్స కోసం రాందేవ్ రాందేవ్ రావు హాస్పిటల్ లోని డాక్టర్ హిమేష్ వైద్య పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు.

## ఆర్టీసి డిపో మేనేజర్ సునీతకు ఎండీ సజ్జనార్ సన్మానం

**సీపీఆర్ చేసి మహిళా ఆరోగ్యం కాపాడిన డీఎం**



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి :** జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీతను ఆర్టీసీ ఎండి సజ్జనార్ అభినందించారు.జగిత్యాల కొత్త బస్టాండ్ లో ఇటీవల మహిళా ప్రయాణికురాలికి ఆరోగ్యం బాగాలేనందువల్ల ఆమెకు డీఎం సునీత సత్వరం సిపిఆర్ చేసి ఆసుపత్రికి పంపించి జీవితాన్ని కాపాడారు.మహిళా ఆరోగ్యాన్ని కాపాడి డీఎం చేసిన సేవలకు గాను ఆర్టీసి సంస్థ ఎండి సజ్జనార్ బుధవారం హైదారాబాద్ బస్ భవన్ సునీతకు అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఆర్టీసి డిపో ఉద్యోగులు కవిత, ఎస్టీఐ శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది బి ఆర్ రావు తదితరులు డిపో మేనేజర్ సునీత అభినందనలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి: కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎస్సి వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూకట్పల్లి వై జంక్షన్ వద్ద డప్పు కొడుతూ డిమాండ్ చేశారు.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దళిత సంఘాల నేతలు చేపట్టినవెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఎస్సి వర్గీకరణ చేయాలని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఎస్సి వర్గీకరణ ఆమోదించాలని కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి కూడా వినతి పత్రాన్ని అందజేశారనికేంద్ర ప్రభుత్వం ఆమోదించి సంవత్సర కాలం అయినా రేవంత్ సర్కార్ అమలు చేయలేదని అన్నారు.ఎప్పుడూ వర్గీకరణ బిల్లు అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలనీ ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం...

**- మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సిద్ధార్థ డిగ్రీ , పీ.జీ విద్యాసంస్థల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆయుష్ బ్లడ్ బ్యాంక్ హైదరాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో కూకట్ పల్లి సిద్ధార్థ డిగ్రీ , పీ.జీ కళాశాలలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా సిద్ధార్థ డిగ్రీ,పీ.జీ విద్యాసంస్థల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం గొప్పదని రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలని కాపాడవచ్చు అని చెప్పారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆరోగ్యాన్ని తోటి ప్రాణాలను సైతం కాపాడుకోవచ్చని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వసుపతి డాక్టర్లతో పాటు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు

# ఎస్సీ వర్గీకరణను అమలు చేసి అభినవ అంబేద్కరుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

**- ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి అభినవ అంబేద్కర్ గా పేరు గణించారణి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అభివర్ణించారు. ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుజువు చెయ్యడం జరిగిందన్నారు. మాదిగ జాతి గత 30 సంవత్సరాలుగా కంటున్న కలలు నేడు సాకారం అయ్యిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరూ చేయని సాహసాన్ని చేసి అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టడం ఆషామాషీ కాదని పేర్కొన్నారు. మాదిగ జాతి ప్రజల గుండెల్లో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవునిగా కొలుస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎంతగానో కృషి చేసిన మంద కృష్ణ మాదిగను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మాదిగల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు.

# తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కమతం విజయలక్ష్మి భర్త సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన సతీమణి కమతం విజయలక్ష్మి కి వారసత్వంగా టిబిరోడ్డులో 30.33 సెంట్ల స్థలం వచ్చిందన్నారు. అందులో తమ మొదటి కుమార్తె కమతం ప్రేమకు 2020 సెప్టెంబర్ 9న కడప రిజిస్టర్ ఆఫీసు లో 2 సెంట్లు రిజిస్టర్ చేయించామని, మరో 6 సెంట్లు రిజిస్టర్ చేయించడానికి ప్రొద్దుటూరు రిజిస్టర్ ఆఫీసు కు వెళ్లగా తమ బంధువు సర్వోత్తమరెడ్డి అభ్యంతరం తెలపడంతో రిజిస్ట్రేషన్ ఆగిపోయిందని, దీంతో తాము హైకోర్టు ను ఆశ్రయించగా, కోర్టు తీర్పు మేరకు ప్రొద్దుటూరు రిజిస్టర్ ఆఫీసు లో స్థలం రిజిస్టర్ చేయించామని వివరించారు. దీనిపై సర్వోత్తమరెడ్డి, అతని వారసులు హైకోర్టు కు అప్పీలు చేసిన తమకే అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. అయితే అప్పటి ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ రామలక్షుమ్మ, ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ సత్తార్, నంద్యాల డిస్ట్రిక్ రిజిస్టర్ చెన్నకేశవరెడ్డి లు హైకోర్టు ఉత్తర్వులు దిక్కరించి నకిలీ పత్రాలు సృష్టించి 91 సెంట్లు స్థలం ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సర్వోత్తమరెడ్డి, వారి వారసులకు రిజిస్టర్ చేయించారని, దీనిపై నంద్యాల లో జరిగిన ప్రజా పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేశామని, దీనితో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై కేసు నమోదు అయ్యిందని తెలిపారు. తమ స్థలాన్ని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని కోరారు.

# అందరిని ఆకట్టుకుంటున్న భారతీయ వ్యవసాయం మట్టి నమూనాల ప్రదర్శన

**రైల్వే కోడూరు ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో జరుగుతున్న అంతర్ కళాశాలల 11వ క్రీడా పోటీల్లో భాగంగా రాష్ట్రంలోని 9 ఉద్యాన కళాశాలలో నుంచి హాజరైన విద్యార్థులు భారతీయ వ్యవసాయంపై క్లే మోడలింగ్ మట్టి నమూనాలతో వివిధ రకాల వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ పట్టి నమూనా వ్యవసాయ వస్తువులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. విద్యార్థులు ఎంతో తెలివిగా బురద మట్టితో భారతీయ వ్యవసాయంపై నమూనాలు తయారు చేసి ప్రదర్శించిన వస్తువులను తొమ్మిది కళాశాలకు చెందిన విద్యార్థులతో పాటు ప్రొఫెసర్లు రైతులు చూసి తయారుచేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. బురద మట్టితో వ్యవసాయం ఆధారిత పనిముట్లను తయారుచేసి నిజమైన భారతీయులని విద్యార్థులను పొగడ్తలతో ముంచెత్తారు.

# బలపనూరులో చిరుత పులి మరణం

**సింహాద్రిపురం ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** సింహాద్రిపురం మం డలంలోని బలపనూరు



గ్రామంలో చిరుత పులి విద్యుత్ తీగలు తగిలి మరణించింది .దీంతో ఈ ప్రాంతంలో పులుల సంచారం ఉందన్న వార్తలతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు మరో ఆడ చిరుత పులితో పాటు పిల్లలు తప్పించుకున్నాయని పలువురు పేర్కొంటున్నారు ఏది ఏమైనా సింహాద్రిపురం మండలంలో గత కొంతకాలంగా పులులు సంచరిస్తున్నాయి అన్న వార్తలు ప్రతి గ్రామంలోనూ దావానానంలా విస్తరించాయి .దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు పేర్కొంటున్నారు దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చిరుత పులి మరణం పై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన బిల్లును ఆమోదించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం: భాషిపాక యాదగిరి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎస్సీ ల చిరకాల కోరిక అయినటువంటి ఏబిసిడి వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నారనీ బీసీల దశాబ్దాల పోరాటం బీసీ కుల గణన ఈ రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా లకు దళితుల పక్షాన బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాష్పాక యాదగిరి పేర్కొన్నారు. బుధవారం శే లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలకు వివేకానంద నగర్ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు వర్గీకరణ పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్ అర్పిస్తూ బీసీ కులగలను కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునాకృతజ్ఞతలు అన్నారు బీసీ




కులగనను మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఎల్లవేళలా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోరపల్లి పరుశురాములు వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాగుల మల్లేష్ బొల్లం యాకయ్య బి యాదగిరి మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవంలో భాగంగా ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**కొడిమ్యాల:ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో ప్రాచీన ఆలయం శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆలయ ఈవో, ఎండోమెంట్,ఎమ్మార్వో, ఎంపీడీవో,వివిధ రకాల డిపార్ట్మెంట్ తో కలిసి నృసింహస్వామి ఆలయ పరిసరాలలో గుట్ట క్రింద,గుట్టపైన పరిసరాలను కలెక్టర్ సందర్శించి ఆలయ అధికారులను,మండల అధికారులను,సూచనలు చేశారు.భక్తులు గుట్టపైకి దర్శనానికి వెళ్లే రహదారిలో మరమ్మతులు,గుట్టపైన డేంజర్ జోన్ లలో ఫోటోల కోసం,సెల్ఫీల కోసం,వెళ్లకుండా 15 స్థానాల్లో అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులకు ఎట్లాంటి ఆటంకాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని,గుట్ట పైకి రోడ్డు మార్గాన వచ్చే వాహనాలకు పార్కింగ్ అవసరాలకు పైన ఆలయం ముందు బ్లేడు బండితో,జెసిబి ద్వారా నునుపు చేయాలని సూచించారు.ఇక్కడికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఆ సౌకర్యాలు జరగకుండా,చూసుకోవాలని అన్నారు.అవసరమైతే మండల పరిధిలోని గ్రామపంచాయితీల కార్యదర్శులను ఉపయోగించుకోవాలని అన్నారు.కలెక్టర్ దృష్టికి ఆలయానికి సమీపంలో మద్యపానం, అమ్ముతున్నారని వారి దృష్టికి తీసుకపోగా ఈ విషయంపై కలెక్టర్ ఎక్సైజ్ శాఖ వారికి సూచన చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,మండల అధికారులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడండి.. పాతికవేలు పొందండి

- గాయపడిన వారిని గంటలో ఆసుపత్రికి చేర్చితే ప్రోత్సాహం
- రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు గుడ్ సమరటిన్

**రాజంపేట, ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** కళ్ళముందు ప్రమాదం జరిగింది శతగాత్రులు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు కానీ వారిని కాపాడేందుకు ఎవరూ ముందుకు రారు ఒకవేళ కాపాడిన ఎక్కడ కేసులో ఇరుక్కోవాల్సి వస్తుందోనన్న భయంతో గాయపడిన వారిని చూస్తూ ఉంటారు తప్ప చలించరు మరికొందరు ఫోటోలు తీసుకుంటూ హడావుడి చేస్తూ ఉంటారు ఇలాంటి ఘటనలు జాతీయ రహదారులు రాష్ట్ర రహదారులపై తరచూ చూస్తూనే ఉంటాం దీంతో కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్ల కిందట గుడ్ సమర్పిన్ పథకం తీసుకొచ్చింది శతకాత్రులను తక్షణం ఆసుపత్రులకు తరలించి వారి ప్రాణాలను నిలబడేలా చేస్తే రూ 5వేల రూపాయలు ప్రోత్సాహం అందించేది ఇప్పుడు ఆ నగదును రూ 25 వేలకు పెంచింది. **ఎక్కువమందిని కాపాడితే రూ. లక్ష బహుమతి.** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సాయం అందక సకాలంలో ఆసుపత్రులకు వెళ్లలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. బాధితులను గోల్డెన్ అఫర్ ఘటన జరిగిన గంటలోపు ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు నిలిచే అవకాశం ఉంటుంది ఇకనుంచి కాపాడిన వారికి పోలీసు కేసులు భయం లేకుండా కేంద్రం ప్రవేశపెట్టిన గుడ్ సమరేటి చట్టం దోహదపడుతుంది ఎక్కువ మందిని కాపాడితే రూ లక్ష అదనపు ప్రోత్సాహం అందిస్తున్నారు. **ప్రోత్సాహం పొందాలంటే ఎలా..** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆసుపత్రులకి తీసుకెళ్లాక సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం ఇస్తే పోలీసులు అధికారకంగా లేక ఇస్తారు ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా పోలీస్ శాఖ ఆసుపత్రి ధ్రువీకరణ పత్రాలను జత చేసి మండల తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలి రవాణా రెవిన్యూ పోలీస్ జాతీయ రహదారుల సంస్థ రోడ్లు భవనాల శాఖ అధికారులు వైద్య శాఖలకు చెందిన అధికారులతో కూడిన కమిటీ సమరటిన్ గుర్తించి నగదు ప్రోత్సాహానికి ఎంపిక చేస్తారు. కేసుల భయం అవసరం లేదు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకెళ్తే పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తుందని అపోహలు వద్దు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆసుపత్రికి తీసుకెళ్లిన.. అంబులెన్స్ కు సమాచారం ఇచ్చిన పోలీసుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండవు రోడ్డు ప్రమాద కేసులకు సాక్షులుగా ఉండాల్సిన అవసరం లేదు. మనోజ్ రామ్నాథ్ హెగ్డే, రాజంపేట ఏఎస్పి,కుటుంబాన్ని కాపాడినట్లే..రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను సమయానికి ఆసుపత్రికి తీసుకెళ్తే ఒకరి ప్రాణమే కాదు ఒక కుటుంబాన్ని రోడ్డున పడకుండా కాపాడిన వారు అవుతారు వారిని ప్రభుత్వం ప్రాణదాతగా గుర్తించి ప్రశంస పత్రంతో పాటు ప్రోత్సాహ క నగదు అందిస్తుంది.



# ఏబీవీపీ జిల్లా స్థాయి క్రీడల్లో కొడిమ్యాల మోడల్ స్కూల్ విద్యార్థుల గెలుపు




**కొడిమ్యాల:ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** ఏబీవీపీ జగిత్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ కాలేజ్ లెవెల్ క్రీడా పోటీలలో కొడిమ్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు కబడ్డీ మరియు కోకో విభాగంలో విజేతలయ్యారు.ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీలలో 14 జట్లు పాల్గొన్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖో ఖో క్రీడల్లో విజేతలై నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం రోజున పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడలలో పాల్గొన్న విద్యార్థి జట్లకు విజేత కప్ లను ప్రిన్సిపల్ లావణ్య చేతుల మీదుగా విద్యార్థులు అందుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిడి అనూప్ రెడ్డి ని అభినందించారు, విద్యార్థులు ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని మరిన్ని క్రీడలలో పాల్గొని గెలుపు బాటలో పయనించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి బిసి వ్యతిరేక పార్టీ - మద్యం దుకాణాల కేటాయింపులోనూ కుట్రే : మాజీ మంత్రి వేణు గోపాలకృష్ణ



**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** తెలుగుదేశం పార్టీ బీసీ వ్యతిరేక పార్టీ అని గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటయింపులోనూ కుట్రలేనని 20 శాతం అంటూ ఎన్నికలకు ముందు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తరువాత 10 శాతానికి కుదించారని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను పెంచకుండా కోర్టులో పిల్ వేయించింది చంద్రబాబేనని మాజీమంత్రి, వైసిపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ అన్నారు. బుధవారం రాజమహేంద్రవరంలో మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ వైయస్ జగన్ బీసీలను బ్యాక్ బోన్ క్లాస్ అంటూ అండగా నిలిచారని కొనియాడారు.ఎన్నికల హామీల్లో భాగంగా కల్లుగీత కార్మికులకు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మద్యం దుకాణాల్లో 20 శాతం కేటాయించాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.కల్లుగీత సొసైటీల్లో పని చేస్తున్న గీత కార్మికులకు కల్లు విక్రయాలు తగ్గిపోయి,ఉపాధి కొరవడుతున్న నేపథ్యంలో వారికి ప్రత్యామ్నాయం చూపించేందుకే మద్యం దుకాణాలను కేటాయిస్తున్నామని చెబుతున్నారని అటువంటప్పుడు మద్యం పాలసీని ప్రకటించి, దుకాణాలకు టెండర్లు పిలిచిన సందర్భంలోనే గీత కార్మికులకు ఎందుకు దుకాణాలను కేటాయించలేదు? అంటూ ప్రశ్నించారు.స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారంటూ ఎల్లో మీడియాలో తప్పుడు రాతలు రాశారు. 2014%-%19 మధ్య అధికారంలో ఉన్న టీడీపీ, ఆ సమయంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపలేదు. 2019లో సీఎం అయిన వైయస్ జగన్ బీసీలకు అదే 34 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నించారని ఆ సమయంలో చంద్రబాబు తన అనుయాయుడు సుధాకర్ రెడ్డి చేత పిల్ వేయించి రిజర్వేషన్లు దక్కుండా కుట్రలు చేయడం వల్ల 24 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరిపించాల్సిన పరిస్థితి కల్పించారని ఆరోపించారు. ఇప్పుడు అదే చంద్రబాబు బీసీలకు మేలు చేసే నేతగా ఎల్లో మీడియా చిత్రీకరిస్తోందని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదపు అంచుల్లో ఉందని చంద్రబాబు బీసీల విషయంలో చెబుతున్న ప్రతిమాటా ఒక అబద్దమే అని వేణు విమర్శించారు.చంద్రబాబు అబద్దాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయడమే ఎల్లో మీడియా పనిగా పెట్టుకుందని దీనిలో భాగంగానే "ప్రతికల్లో బీసీలపై వైసీపీ కత్తి' అనే శీర్షికన ఒక వార్తను ప్రచురించారు. తెలుగుదేశం పాలనలో బీసీలపై ఎంత నీచంగా వ్యవహరించారో అందరికీ తెలుసని తమ సమస్యలను ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు వివరించేందుకు ఆనాడు సచివాలయంకు వెళ్ళిన నాయీ బ్రాహ్మణులను మీ తోకలు కత్తిరిస్తాను, తోలు తీస్తాను అని, మత్స్యకారులు వెడితే వారిని తోలు తీస్తాను అని చంద్రబాబు హెచ్చరించిన సంగతి రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదని మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గుర్తు చేశారు.

# అమెరికా నుంచి భారత్‌కు చేరుకున్న ఫ్లైట్

**- అమృత్‌సర్‌లో దిగిన 205 మంది**



**న్యూఢిల్లీ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** డాలర్లు సంపాదించేందుకు అగ్రరాజ్యం అమెరికా వెళ్లిన వారికి గట్టి షాక్ తగులుతోంది. డొలాల్డ్ ట్రంప్ అధ్యక్ష భాద్యతలు చేపట్టిన వెంటనే తన మార్క్ పాలన చూపిస్తూ దూసుకెళ్తున్నాడు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది అమెరికా ప్రభుత్వం. యూఎస్ లో అక్రమంగా ఉంటున్న భారతీయులను సైతం వెనక్కి పంపిస్తోంది. ఇప్పటికే కొంత మంది భారతీయులను వెనక్కి పంపింది. 205 మంది భారతీయులను వెనక్కి పంపించింది.టెక్సాస్ నుంచి బయల్దేరిన ఆ విమానం బుధవారం మధ్యాహ్నం అమృత్ సర్ లో ల్యాండ్ అయ్యింది. పంజాబ్ పోలీసుల గట్టి భద్రత మధ్య విమానం శ్రీ గురు రామ్ దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. 205 మందిని అధికార యంత్రాంగం అదుపులోకి తీసుకుని వారి డాక్యుమెంట్స్ ను తనిఖీ చేసి స్వస్థలాలకు పంపించనున్నారు.

# నోయిడాలో నాలుగు పాఠశాలలకు బాంబు బెదిరింపులు



**న్యూఢిల్లీ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడాలో గల పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతుంది. ఫిబ్రవరి 5 ఉదయం నాలుగు ప్రైవేట్ స్కూల్స్‌కు ఈ బెదిరింపులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు స్టూడెంట్స్ ను బయటకు పంపించి.. నోయిడా పోలీసులకు సమాచారం అందించారు. ఇక, రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అగ్నిమాపక దళంతో ఆయా పాఠశాలలకు చేరుకుని.. క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అయితే, ఈ సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమా నాస్పద వస్తువులూ దొరకలేదని తేల్చి చెప్పారు. ఈ బెదిరింపులు అంతా బూటకమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ బాంబు బెదిరింపుల ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈమెయిల్ ఆధారంగా బెదిరింపులకు పాల్పడిన వారిని కనిపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టెప్ బై స్టెప్ స్కూల్, ది హెరిటేజ్ స్కూల్ నోయిడా, జ్ఞానశ్రీ స్కూల్, మయూర్ స్కూల్‌లకు బాంబు బెదిరింపులు రావడంతో తాము వెళ్లి తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని వెల్లడించారు

# గొర్రెల పెంపకం దారి అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం నాయక్



**ఉరవకొండ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులుగా ఎస్ కె సుబ్రహ్మణ్యం నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బుధవారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండ గ్రామపంచాయతీ నందు ఎన్నికల అధికారి మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావే శం ఏర్పాటు అయినది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె కేశవ నాయక్ మాజీ అధ్యక్షులు ఎస్.కె దాసు నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఎన్నికల అధికారి మహేష్ మాట్లా డుతూ ప్రభుత్వం ఆదేశం మేరకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని పాలకవర్గం ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా 5కాలని కోరారు ఉపాధ్యక్షులుగా ఎం వెంకటేష్ నాయక్ డైరెక్టర్లుగా ఎస్ కే తులసీదాసు నాయక్ జి వీర నారాయణ స్వామి నాయక్ డి భాను నాయక్ కె గోపాల్ నాయక్ ఎస్ సామా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎస్.కె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రభుత్వం సొసైటీకి కల్పించే సదుపాయాలను త్రికరణ శుద్ధితో ప్రజలకు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్కే కేశవ నాయక్ సుదీర్ఘ కాలం పాటు సొసైటీ అధ్యక్షులుగా కొనసాగి సేవలందించిన ఎస్.కె దాసు నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు వారి ఆశీర్వాదంతో సేవలు చేయుటకు ముందుంటానని పేర్కొన్నారుమాజీ సర్పంచ్ ఎస్ సోమీ బాయ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డైరెక్టర్ రమావత్ డక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఈటలకు కేసీఆర్ ఫోన్.. క్లారిటీ ఇచ్చిన ఈటల రాజేందర్

**హైదరాబాద్ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తన గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న వివాదాస్పద ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనను ఫోన్ చేసి మళ్లీ కలిసి పని చేయాలని పిలిచారన్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని తేల్చిచెప్పారు. "నేనంటే గిట్టని వారు, సోషల్ మీడియాలో ఉండే సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఎలాంటి నిజం లేదు" అని ఖండించారు. తాను చాలా కాలంగా బీఆర్ఎస్, కేసీఆర్ విషయంలో తన స్పష్టమైన అభిప్రాయాన్ని చెబుతూనే ఉన్నప్పటికీ, కొంతమంది కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "ఇది పూర్తిగా బాధ్యత లేని వ్యక్తుల శాడిజం. నాపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటా" అని హెచ్చరించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈటల ఆసక్తికర విషయాలను వెల్లడించారు. "మళ్లీ కేసీఆర్ పిలిస్తే వెళ్తారా?" అనే ప్రశ్నకు ఆయన ఘాటుగా స్పందించారు. "ఇదేమైనా పిల్లల ఆటనా? మేమంతా బాధ్యత ఉన్న పొలిటికల్ లీడర్లు. వాళ్ల పార్టీ వాళ్లది, మా పార్టీ మాది. రేపు నేను బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణలో బీజేపీని గెలిపించడం నా



లక్ష్యం" అని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రోజులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని ఈటల రాజేందర్ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన కూడా శాస్త్రీయత లేనిదేనని ఆరోపించారు.వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీసీ–ఈ గ్రూప్ తీసుకొచ్చారన్నది తప్పుడు వాదన అని, నిజానికి ఆతకుముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ–బీ గ్రూప్‌లో ఉన్నాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిష్పక్షపాత దృష్టి, చిత్తశుద్ధి, సరైన ప్రణాళిక ఏమీ లేదని తీవ్రంగా విమర్శించారు. ఒక కమిషన్ ఏర్పాటు చేసి, దానికి చట్టబద్ధత కల్పించి, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కులాలను గుర్తించాకే జనగణన చేయాలని సూచించారు. "ఇలాంటివేవీ చేయకుండా కులగణన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అవగాహన లేని వారు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని, ఇది ప్రజలకు మేలు చేసే కార్యక్రమం కాదని" ఈటల వ్యాఖ్యానించారు.తాను విద్యార్థిగా ఉన్నప్పుడు విద్యార్థి సంఘాల్లో చురుకుగా పనిచేశానని, సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుకున్నానని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నానని వెల్లడించారు. విద్యార్థి సంఘాలతో కలిసి పని చేసి అనేక సమస్యలపై పోరాటం చేశానని, విద్యార్థుల హక్కుల కోసం ఎప్పుడూ నిలబడతానని చెప్పారు.ఈటల రాజేందర్ తన రాజకీయ ప్రస్థానంలో కట్టుబడి ఉన్న తన నిబద్ధతను మరో సారి తెలియజేస్తూ, తనపై వస్తున్న ఆరోపణలను ఖండించారు. బీజేపీ తరఫున తెలంగాణలో బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చి, అధికారంలోకి రావడమే తన అసలైన లక్ష్యమని స్పష్టం చేశారు.

# హెట్రో పరిశ్రమ ఘటనపై హై లెవల్ కమిటీ ఏర్పాటు చేస్తాం

**విజయవాడ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హెట్రో పరిశ్రమలో సోడియం హైపోక్లోరైట్ గ్యాస్ లీక్ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 12 మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయంపై రాష్ట్ర హెూంమంత్రి అనిత స్పందించారు. తక్షణ చర్యల్లో భాగంగా ముగ్గురు బాధితులను మెరుగైన వైద్యం కోసం కేర్ ఆసుపత్రికి తరలించామని హెూంమంత్రి తెలిపారు. ప్రస్తుతం ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో బాధితులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా సమగ్ర వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.పరిశ్రమల్లో భద్రతాపరమైన చర్యలు, పొల్యూషన్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని హెూంమంత్రి వెల్లడించారు. భద్రతాపరమైన అంశాలపై హెట్రో పరిశ్రమలో ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ కోడ్ కారణంగా ఇప్పటివరకు సమావేశం నిర్వహించలేకపోయామని, త్వరలో ఆ సమావేశం నిర్వహిస్తామని హెూంమంత్రి తెలిపారు. పరిశ్రమల్లో భద్రత పెంచడంపై హై లెవల్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు హెూంమంత్రి అనిత వెల్లడించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే పరిశ్రమలు సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని పరిశ్రమలకు సూచించారు.అలాగే కేజీహెచ్ ఘటనపై హెూంమంత్రి మాట్లాడుతూ, ఈ ఘటనలో రౌడీ షీటర్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. కేజీహెచ్ ఆసుపత్రిని త్వరలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తామని వెల్లడించారు. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు హెూంమంత్రి తెలిపారు. గంజాయి సరఫరా చేయడం, వినియోగం చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నామని, డ్రైన్స్ ద్వారా గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా పెంచుతున్నామని హెూంమంత్రి చెప్పారు. జైళ్లలో కూడా సీసీ




కెమెరాలను ఏర్పాటు చేసి రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచుతున్నామన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టం చేస్తామని హెూంమంత్రి అనిత భరోసా ఇచ్చారు.

# హైదరాబాద్-తిరుపతి విమానంలో సాంకేతిక లోపం

**● చివరి నిమిషంలో ప్రయాణికులకు సమాచారం**

**హైదారాబాద్ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తిరుపతి విమానం సాంకేతిక లోపం కారణంగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం ఉదయం 5:30 గంటలకు హైదరాబాద్ నుంచి తిరుపతికి బయలుదేరాల్సిన విమానం టేక్ ఆఫ్‌కు ముందు అనుకోకుండా ఆగిపోవడంతో, తిరుమల దర్శనం కోసం వెళ్లే భక్తులు తీవ్రంగా నిరాశ చెందారు.విమాన సాంకేతిక లోపాన్ని గుర్తించిన వెంటనే, అధికారులు టేక్ ఆఫ్‌ను నిలిపివేశారు. అయితే, దీనిపై ప్రయాణికులకు ముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడంతో, వారు అనిశ్చితిలో పడిపోయారు. చివరి నిమిషంలో విమానం ఆలస్యంగా బయలుదేరుతుందని అధికారులు ప్రకటించడంతో, ముందుగా తిరుమల దర్శనానికి టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు తీవ్ర ఆందోళన చెందారు.తొలుత కొంత ఆలస్యంగా




బయలుదేరుతుందని చెప్పిన అధికారులు, మరికొంత సేపటికి మరోసారి విమానం బయలుదేరే సమయం మరింత వాయిదా వేయాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ప్రయాణికులు విమానయాన సంస్థ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రయాణికులు దాదాపు నాలుగు గంటలుగా ఎయిర్‌పోర్టులో ఎదురుచూస్తూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది తమ తిరుమల దర్శనానికి ముందుగానే ప్రత్యేక టికెట్లు బుక్ చేసుకోవడం వల్ల, ఆలస్యంగా వెళ్లినప్పటికీ దర్శనం చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆందోళన వ్యక్తం చేశారు.తాము ఆలస్యంగా చేరుకుంటే తిరుమల దర్శనం చేసుకునే అవకాశం కోల్పోతామని భయపడుతున్న ప్రయాణికులు, తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఇతర విమానాల్లో లేదా తక్షణ రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై విమానయాన సంస్థ ఇంకా పూర్తి స్థాయి వివరణ ఇవ్వలేదు. కానీ, విమానం ఎప్పుడు బయలుదేరుతుందో తెలియక, ప్రయాణికులు మరింత అసహనానికి గురవుతున్నారు. సాంకేతిక లోపాలను ముందుగానే తనిఖీ చేసి, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని విమానయాన సంస్థలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# గొంగడి త్రిషకి రూ. 1 కోటి నజరానా

**హైదరాబాద్ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** క్రికెటర్ త్రిష గొంగడి అద్భుత ప్రదర్శనతో ప్రపంచ కప్ గెలుచుకున్న భారత జట్టులో కీలక పాత్ర పోషించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెను తన జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి త్రిష భవిష్యత్లో దేశం తరఫున మరింత పెద్ద స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసిన సీఎం, త్రిష గొంగడికి రూ. 1 కోటి నజరానా ప్రకటించారు.**ఇతర క్రికెటర్లకు కూడా ఆర్థిక సహాయం...** అండర్–19 వరల్డ్ కప్ జట్టు సభ్యురాలైన తెలంగాణ క్రికెటర్ ధృతి కేసరికి రూ. 10 లక్షలు, జట్టు హెడ్ కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ. 10 లక్షల చొప్పున నజరానా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా తోడ్పాటును అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# కర్ణ వెంకటలక్షుమ్మ నేత్రదానం అంధులకు చూపు

**లింగాల ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** మండలం కర్ణపాపాయ పల్లి గ్రామానికి చెందిన కర్ణ వెంకటలక్షుమ్మ (60 సంవత్సరాలు) ఆమె కుమారులు రాజవర్ధన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కుమార్తె రూపా దేవి, కోడళ్ళు శ్రీదేవి, శారదా, శివారెడ్డి, మనవరాలు చరిత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం



నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి,బంధువులు లేదా సన్నిహితులు ఎవరు మరణించిన నేత్ర దానానికి వయసు పరిమితం కాదని, అంధత్వం తో ఈ లోకాన్ని చూడలేక పోతున్న అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలనే సంకల్పం తో 9866727534 లేదా 7093204537 లకు సంప్రదించి, ఈ పుణ్యకార్యానికి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు,బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో సీఎం చిత్తశుద్ధితో పని చేస్తున్నారా..?

**విజయవాడ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పని చేస్తున్నారా? అనేది పెద్ద ప్రశ్న అంటూ సోషల్ మీడియా వేదికగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో పోలవరం ప్రాజెక్టును ప్రాధాన్యంగా తీసుకున్న సందర్భాలు చాలా తక్కువని, రాష్ట్ర విభజన సందర్భంగా 2014లో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం ప్రకటించిందని తెలిపింది. 100% ఖర్చును కేంద్రమే భరించాల్సి ఉందని విభజన చట్టంలో హామీ ఇచ్చింది. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) ఏర్పాటు చేయగా, చంద్రబాబు పీపీఏతో ఒప్పందం చేసుకోకుండా ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతలను రాష్ట్రానికి అప్పగించాలని కేంద్రాన్ని కోరడం.. చంద్రబాబు చేసిన ఈ నిర్ణయం ప్రత్యేక హెూదాను తాకట్టు పెట్టినట్లేనని పేర్కొన్నారు. 2016 సెప్టెంబర్ 7న అర్ధరాత్రి పోలవరం బాధ్యతలను రాష్ట్రానికి అప్పగించారు. ఆ వెంటనే ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి ప్రధాన కాంట్రాక్టర్ ట్రాన్స్‌ట్రాయ్ ద్వారా పనులన్నీ సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించడం ఒకటే గమనించాలని, కమిషన్ల కోసం ఈ విధంగా ప్రాజెక్టును ఉపయోగించుకున్నారని తెలిపారు.



2005 నుంచి 2019 వరకు జరిగిన పనులు కేవలం 24.85 శాతం మాత్రమేనని, అయితే 2019 నుంచి 2024 మధ్య మా ప్రభుత్వం హయాంలో 24.94 శాతం పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇది ఖచ్చితమైన గణాంకాల ద్వారా నిరూపితమైన విషయం. కరోనా మహమ్మారి రెండేళ్లపాటు ప్రభావం చూపినా, జగన్ ప్రభుత్వం రూ. 8,629 కోట్లు వ్యయం చేసి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. 2014%-%19 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించేందుకు చంద్రబాబు ఒప్పుకున్నారని అందుకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. 2021 నుంచి 2024 వరకు జగన్ ఈ ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లకే పరిమితం చేస్తామని స్పష్టం చేశారు. ఇది కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కూడా లోక్‌సభలో రాతపూర్వకంగా తెలియజేశారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడిందన్న విషయం వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేసిన విషప్రచారాలు ప్రజలకు అంతు చిక్కడం లేదని, ప్రజలు వాస్తవాలను స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

# కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు సర్కార్.. ఇక యాక్షన్ షురూ..!

**విజయవాడ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** అమ్మభాషకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇకపై ఏపీలో ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో వెలువడనున్నాయి. తెలుగుభాష పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హెూం శాఖ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయించింది. సాధారణ పరిపాలన శాఖ (%+ూణ%) అన్ని శాఖలకు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ముందుగా ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు జారీ చేసి, వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అనంతరం రెండు రోజుల్లోగా అవే ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని సూచించింది. అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 98% మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో




ప్రభుత్వ ఉత్తర్వులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇది భాషా సమగ్రతకు తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో కూడా పాలనా వ్యవహారాలు తెలుగులో జారీ చేయడం అవసరమని తీర్మానించారు. తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది. తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హెూం శాఖ. ఈ నిర్ణయాన్ని అమలు చేసే మొదటి చర్యగా, హెూం శాఖ తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది. ఇది ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను మరింత అవగాహన కలిగించే దిశగా తొలి అడుగు అని పేర్కొంది. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల కావడంతో, ప్రజలు వాటిని సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విధంగా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా, భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుందంటున్నారు భాషా అభిమానులు.

# దోమల నియంత్రణకు నీటిలో గంబూసియా చేపలు విడుదల

● సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**తొండూరు ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** తొండూరు లో నీటి నిల్వలలో సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు చెరువులో మరియు బలపనూరు గ్రామము లోని చెరువులో దోమల నియంత్రణ కొరకు దోమ లార్వాను ఆహారంగా తీసుకునే గంబూసియా చేప పిల్లలను విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి:సిద్ధయ్య మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి:శ్రీమతి మనోరమ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని, వర్షాకాలం సీజన్ లో సహజంగానే దోమలు విజృంభిస్తుంటాయని, ఈ సీజన్ లో దోమల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా డెంగ్యూ తో పాటు విష జ్వరాలు ప్రబలుతూ ఉంటాయి. అందుకనే ప్రభుత్వ అధికారులు సిబ్బంది దోమలు నియంత్రించేందుకు వాటిని నాశనం చేసేందుకు ఈ సీజన్ లో చెరువులు చిన్నచిన్న కుంటల్లో నీటి నిల్వలు ఉండే ప్రదేశంలో గంబూసియా చేప పిల్లలను వదులుతుంటారు. ఇవి దోమల లార్వాను తిని పేరుగుతాయి. ఈ చేపలకు ఆకలి ఎక్కువ అందువల్ల కొంచెం వయసు వచ్చిన గంబూసియా చేపలు రోజుకు సుమారుగా 150 కి పైగా దోమల లార్వాలను తినగలవు, దీంతో దోమలు పెద్దగా అవ్వకముందే చనిపోతాయి ఈ గంబూసియా చేపలు తో దోమలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఆడ చేప 7 సెం.మీ. మగ చేప 4 సెం.మీ.ఉంటుంది. పిల్ల చేపలు 8 నుంచి 9 మి.మీ. వరకు ఉంటాయి. ఈ చేపలు నీటిలో వేగంగా కదులుతూ నీటిపై ఉండే జ్వరాలకు కారణమైన దోమల లార్వాను హరించి వేస్తాయి. దీని ద్వారా దోమల నియంత్రణ జరుగుతుందని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పుల్లమ్మ,సుచరిత, గంగాదేవి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి ఆర్ఎస్‌యు వినతి

**పులివెందుల ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** గుర్తింపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ఎడిఫై స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ రివల్యూషనరి స్టూడెంట్ యూనియన్ (ఆర్.ఎస్.యూ) జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ లు డిమాండ్ చేశారు బుధవారం ఉదయం ఆర్.ఎస్.యూ ఆధ్వర్యంలో స్థానిక పులివెందుల పట్టణంలో ని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసం లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కి ఎడిఫై విద్యాసంస్థలపై విచారణకు విద్యాశాఖ కు ఆదేశించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది అన్నారు ఈసందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ చింతకొమ్మ దిన్నె లోని ఏడిఫై స్కూల్ యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తుందని వారు తెలిపారు. ఏడిఫై పాఠశాల యాజమాన్యం అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే మండల విద్యాశాఖ అధికారి వెంకట్రాం రెడ్డి రెండు సార్లు ధరఖాస్తును తిరస్కరించారని అయినా కూడా పాఠశాల యాజమాన్యం అక్రమంగా అడ్మిషన్స్ నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకున్నా కూడా ధైర్యంగా అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తూ ప్రశ్నించిన విద్యార్థిసంఘాల పై పాఠశాల యాజమాన్యం దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. పాఠశాలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా ఏదేచ్ఛగా అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ఏడిఫై యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదుచేయాలనీ వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమం లో ఆర్.ఎస్.యూ నాయకులు , హరి బాబు . కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాలలో కుల గణన సంబరాలు చేయాలి: పీసీసీ ఆదేశం

**హైదారాబాద్ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** గ్రామాలలో కుల గణన, వర్గీకరణ సంబరాలు చేయాలని పార్టీ నేతలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు. శాసనసభలో రెండు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న విషయం మనకు తెలిసిందే. ఎన్నో ఏళ్ళు గా పెండింగ్ లో ఉన్న బిసి కులఘనన ను, ఎస్సీల వర్గీకరణ విషయంలో మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయి. సమాజంలో రెండు ప్రధాన వర్గాలు బిసిలు, ఎస్సీ లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కులఘనన, వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు సిద్ధమయ్యాయని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో, మండలాలలో, నియోజక వర్గాలలో జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున సంబరాలు చేయాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉప సంఘం చైర్మన్ శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ దామోదర్ రాజా నర్సింహ, సభ్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి కు ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు భారీ ఎత్తున నిర్వహించాలన్నారు. కార్యకర్తలు, నాయకులు, బీసీ, ఎస్సీ వర్గాలు కార్యక్రమాలలో భాగస్వాములు అయ్యేయా ప్రోగ్రామ్ నిర్వహించాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు

# అనంతలో ఉద్యాన సమ్మేళనం



**ఉరవకొండ ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం ప్రారంభమైన అనంత ఉద్యాన సమ్మేళనంజరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్) వ్యవసాయం , సహకార శాఖ బి. రాజశేఖర్ , ఎపి. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ , సెరికల్చర్ డా. కే.శ్రీనివాసులు , ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు గెడ్డం ., జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు. పాల్గొన్నారుకార్యక్రమంలో భాగంగా ఫంక్షన్ హాల్లో 13 స్టాల్స్ ను ఏర్పాటు చేయగా, స్టాల్స్ ను మంత్రి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్) వ్యవసాయం , సహకార శాఖ, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలైట్ బయో టెక్నాలజీస్, సీనాగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిజిటల్ గ్రీన్, సంకల్ప్ రిటైల్ స్టోర్, రామ డ్రిప్ సిస్టమ్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బాయర్ క్రాఫ్ సైన్స్ లిమిటెడ్, జిఎం పవర్ సిస్టమ్స్, ఎకో జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇఫ్కో, ఫసల్, మొబిటెక్ వైర్లెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెట్ ఫిమ్ ఇరిగేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు తమ ఉత్పత్తులను స్టాల్స్ నందు ప్రదర్శించగా, వారి ఉత్పత్తులు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయో ఆ సంస్థ ప్రతినిధులు వివరించారు.

# పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** కమిషనర్ మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా బుధవారం బాలాజీ నగర్ -1 మోటు వద్దనున్న చెత్త పాయింట్ ను పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. అలాగే రామేశ్వరం రోడ్డు లోని డివైడర్స్ నందు ఉన్న చెట్లు లకు నీరు పట్టే పనులను పర్యవేక్షించారు. మిట్టమడ్డి నందు ఉన్న చెత్త పాయింటును తొలగించ వలసినదిగా అక్కడి ప్రజలు తెలపగా అక్కడ ఉన్న పాయింట్ వద్ద చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయవలసిందిగా సంబంధించిన శానిటేషన్ విభాగం వారికి ఆదేశాలు జరి చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు ఎం గోవింద్ రెడ్డి, ఎస్ నూర్ భాషా పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 06 ఫిబ్రవరి 2025


# బిసి కుల గణనపై మంత్రివర్గం ఆమోదం తెలపడంతో.. కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**● కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం ● బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన శకం ప్రారభించింది ● చరిత్రలో లేని విధంగా బీసీలకు చట్ట బద్దత కల్పించాం ● ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు**



**హనుమకొండ, ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఆసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్దత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేయండం పట్ల బుధవారం హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వాహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4 వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వపొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి,మల్లు రవి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు అని తెలిపారు. కొన్ని పరిటాల నాయకులు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఆమోదించగా పోయిన ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని కూడా స్వాగతించక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసి ఫలితాలను కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే వాడుకున్నారని మండిపడ్డారు. లిమ్కా బుక్ రికార్డ్ కోసం నివేదికలు పంపిణ గత పాలకులు ప్రజల్లో ఎందుకు పెట్టలేదని,చట్ట బద్ధత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.బీసీ ల సంఖ్య తగ్గిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.గతంలో కంటే ఓసీల సంఖ్య పెద్దగా మార్పు లేదన్నారు.బి ఆర్ ఎస్ హయాంలో 20 శాతం చూపించిన ఓసీ ల లెక్కలు 15 శాతం ఉంది అని ముఖ్యమంత్రి చెప్పారు.కొంతమంది బీసీ నేతలు వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని సమావేశాలకు హాజరు కాలేకపోయారు కానీ బీసీ ల లెక్కల పట్ల వారికి ఎటువంటి వ్యతిరేకత లేదని చెప్పారు. ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల రాజకీయ ఉనికి దెబ్బ తింటుందని కొందరు మూరు?లు తమ అభద్రత భావాన్ని చెప్పలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉందని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని,గతంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చిందని మహాత్మాగాంధీ ఉపాధిహామి పథకాన్ని అమలు చేసిందని,పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు సమాచార హక్కు చట్టం తెచ్చిందని,రేషన్ కార్డులను అందించనుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినా కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ సైనికులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఈ రోజు తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు , ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,ఆర్టీఎ నెంబర్ పల్లకొండ సతీష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది..

**● మాదిగ మాదిగ ఉపకులాల కలసాకారమైంది ● అసమానతలను సరి చేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం ● వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదు ● షెడ్యూల్ కులాలలో ఉన్న అందరం కూడా అన్నదమ్ములమే ● మాదిగ మాదిగ ఉపకులాల పక్షాన సీఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు**







**హనుమకొండ, ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):**జనాభా దామాషా ప్రకారం అమలు కావాలని అన్ని వర్గాలకు అందాలని గత 30 సంవత్సరాలుగా సుధీర్గ పోరాటం ఫలించిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు షెడ్యూల్ కులాలను ఏ.బీ.సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలాలు, రిజర్వేషన్లు దండోరా ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో పాటు సమాజమంతా కూడా సంఘీభావం తెలిపిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా కొన్ని న్యాయపరమైన సమస్యల వల్ల వర్గీకరణ కాలేదని వెల్లడించారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మశానం రాజ్యాంగానికి లోబడి వర్గీకరణ చేపట్టవచ్చని వెల్లడించిందని తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కేబినెట్ సబ్ కమిటీని వేసి, దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ఏకసభ్య కమిషన్ వేశారని అన్నారు. ఏకసభ్య కమిషన్ కేబినెట్ సబ్ కమిటీకి అందజేసిన నివేదికను సబ్ కమిటీ ఆమోదించి నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపారని అన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి నిన్న ఫలితం లభించిందని, మాదిగ మాదిగ ఉపకులాల కల సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని, షెడ్యూల్ కులాల్లో ఉన్న అందరం కూడా అన్న దమ్ములమేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాలలో ఉన్న అసమానతులను సరిచేయడమే వర్గీకరణ యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. చేవెళ్ల సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే షెడ్యూల్ కులాలకు 18 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారని కాబట్టి జనాభా ప్రాతిపదికన తక్షణమే షెడ్యూల్ కులాల రిజర్వేషన్లను 15% నుండి 18 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది మాకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఎవరో బిక్ష పెట్టాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు. మా హక్కును మాత్రమే మేము అడుగుతున్నామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచి ఏమాత్రం కాలయాపన లేకుండా తక్షణమే అమలుకు కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాని సమయంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణను అమలు చేసే ప్రణాళికను రూపొందించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. దేశంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎవరైతే వెనుకబడి ఉన్నారో, అనేక దశాబ్దాలుగా అణిచివేయబడి ఉన్నారో, గ్రామాలలో అంటరానితనాన్ని అనుభవిస్తున్నారో, అవమానాలు భరిస్తున్నారో వాళ్లందరికీ జీవితంపై భరోసా కల్పించేందుకు రాజ్యాంగంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి సమానత్వాన్ని సాధించే దిశగా రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మనందరికీ ఆరాధ్య దైవమని అన్నారు. రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు సంక్రమించడం ద్వారానే ఈరోజు దళితుల జీవితాల్లో వెలుగులను నింపాయని తెలిపారు. 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమానికి నాయకత్వం వహించి అనేక రకాల ఒడిదుడుకులను ఎదుర్కొని వర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ కి అభినందనలు తెలియజేశారు. 30 సంవత్సరాల మా పోరాటానికి, సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల పోరాట ఫలితం 9% రిజర్వేషన్..

**● మాదిగలకు ఇచ్చిన మాట నిలపెట్టుకున్న రేవంత్ రెడ్డి ● హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ**



**హనుమకొండ, ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్రం లో మాదిగల జనాభా నిష్పత్తి ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేయాలని అందులో భాగంగా 9% రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు మంగళవారం నిండు శాసన మండలిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును స్వాగతిస్తున్నామని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ల వర్గీకరణ కోసం దశాబ్దాల ఉద్యమాలు ఎంతోమంది అమరులయ్యారు ఇది మాదిగ అమరుల విజయం అని అన్నారు. నవంబర్ డిసెంబర్ లో జరిగినటువంటి గ్రూపు-2, గ్రూప్-3, లో ఉద్యోగ నియామకపు పరీక్షలో కూడా ఈ రిజర్వేషన్ అమలు చేయాలనీ కోరారు. సుప్రీంకోర్టు ఏడుగురు గురితో కూడిన తీర్పు వెలువడగానే దేశంలోనే మొట్టమొదటగా నిండు అసెంబ్లీలో కమిటీ వేసి ఎస్సీ వర్గీకరణను చేస్తానన్న నికాస్సైన నేత మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు.



## 9న కిడ్నీ, జాయింట్ పెయిన్స్ వ్యాధి గ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం

**● వరంగల్ ఎల్బీనగర్ శిపా క్లినిక్ సెంటర్‌లో ● డా. సయ్యద్ మజరుల్లా**

**వరంగల్, ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** వరంగల్ ఎల్బీనగర్ లొని శిఫా క్లీనిక్ లొ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మరియు అనేక సమస్యల కోసం 9వ ఫిబ్రవరి 2025 కు వరల్డ్ యునాని డే సందర్భంగా ఉచిత శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ సయ్యద్ మజరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. మేము కిడ్నీ, ఇతర వ్యాధులకు మందులు ఇస్తున్నాము, మాని పరిశ్రమలకు, దీనికి ఎటువంటి సైడ్ ఫెక్ట్ లేదన్నారు . ఔషధం, మేము చాలా సంవత్సరాల నుండి అనేక పేషంట్స్ కు ఇస్తున్నాము అని అన్నారు. ఈ మందు ఉదయం 10 గంటల నుండి 3 మూడు గంటల వరకు ఇవ్వబడుతుందని డాక్టర్ సయ్యద్ మజరుల్లా తెలిపారు. కిడ్నీ కు జాయింట్ పెయిన్స్ కు ఫ్రీగ మెడిసిన్ అందరికి అందుబాటులో ఉంటాయి అని తెలియచేశారు మరియు గత రిపోర్ట్స్ తీసుకొని రావాలని కోరారు.

## చింతపల్లి, కొత్తూరు (సి) గ్రామాలన్ని పాత కురవి మండలంలోనే కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం**





**సీరోలు, ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** మండలం మాజీ సర్పంచ్ జెర్రీపోతుల రంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ దొంగలి నరసయ్య,భూక్యా విజయ హాతిరామ్, మామిండ్ల వెంకన్న ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్,జిల్లా పరిషత్ సీఈవో, కురవి ఎంపీడీవో లకు కలిసి చింతపల్లి కొత్తూరు.సీ పెద్ద లాలు తండా గ్రామాలను పాత రెవిన్యూలోని కలపాలని, వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఎంపిటీసీ గా కురవి మండలంలోనే కొనసాగాలని మూడు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.గత ప్రభుత్వం నేషనల్ హైవే 365 రోడ్ల పై వున్న చింతపల్లి, కొత్తూరు సీ, పెద్ద లాలు తండా గ్రామాలను సీరోల్ మండలంలో కల్పడం వల్లన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని,రాక పోకలు కూడా ఇబ్బందికరంగా ఉంటుందని గ్రామాల వారిగా పెద్ద ఎత్తున ప్రజలు కురవి మండలంలోని కలపాలని కోరుతున్నారు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి చింతపల్లి, కొత్తూరు సి, పెద్దలాల తండా లను పాత కురవి మండలంలోని కలపాలని అధికారులకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, వార్డ్ నెంబర్లు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ సునీతకు ఎండీ సజ్జనార్ ప్రశంసలు

**జగిత్యాల,ఫిబ్రవరి05(తెలుగు వెలుగు):** జగిత్యాల కొత్త బస్టాండ్ లో విధులు నిర్వర్తిస్తూ కొద్ది రోజుల క్రితం మహిళా ప్రయాణికురాలికి ఆరోగ్యం బాగాలేనందువల్ల ఆమెకు సత్వరం సిపిఆర్ చేసి ఆసుపత్రికి పంపించగా, ఆమె సేవలకు గాని ఆర్టీసి సంస్థ ఎండి శ్రీ సజ్జనార్ హైదారాబాద్ బస్ భవన్ అభినం దనలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిపో ఉద్యోగులు కవిత, STI శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది , బి ఆర్ రావు తదితరులు అభినందనలు తెలియజేసినారు



# సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యాంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ది ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటీఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.

# దేశరాజధాని ఢిల్లీలో ఓట్ల పండుగ

- అందరూ ఓటేయాలని ప్రధాని మోడీ పిలుపు
- ఆప్ అవినీతిని గుర్తుకు తెచ్చుకోవాలన్న రాహుల్





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** దేశ రాజధాని ఢిల్లీలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పండుగలో ప్రజలు పాల్గొనాలని ప్రధాని మోడీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఒకేరోజు బుధవారం ఓటింగ్ జరుగుతోంది. ఈ ప్రజాస్వామ్య పండుగలో ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన ఓటును వేయాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న యువతీయువకులకు శుభాకాంక్షలు. ఫస్ట్ ఓట్ దెన్ రీఫ్రెష్‌మెంట్' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.ఒకే విడతలో జరగనున్న 70 శాసనసభ స్థానాలకు సాయంత్రం ఆరు వరకూ ఓటింగ్ జరగనుంది.ఈ ప్రజాస్వామ్య పండుగలో అందరూ భాగస్వాములు కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ఓ పక్క స్వచ్ఛమైన రాజకీయాల గురించి మాట్లాడుతూ అతిపెద్ద కుంభకోణం ఎవరు చేశారో ఓటు వేసేటప్పుడు ఢిల్లీ ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తమ పార్టీకి ఓటు వేయడం ద్వారా ప్రజల హక్కులు తిరిగి పొందుతారని, రాజ్యాంగం బలోపేతం అయ్యి ఢిల్లీ మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని రాహుల్ అన్నారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని నిర్మాణ్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉదయం కాంగ్రెస్ నాయకుడు ఓటు వేశారు. 'నా ప్రియమైన ఢిల్లీ సోదర సోదరీమణులారా' అని సంభోదిస్తూ రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఢిల్లీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'మీరందరూ ఈరోజే వెళ్లి ఓటు వేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు మీ హక్కులను కాపాడుతుంది. రాజ్యాంగాన్ని బలోపేతం చేసి ఢిల్లీని తిరిగి పురోగతి మార్గంలో నడిపిస్తుంది. ఓటు వేసేటప్పుడు, కలుషితమైన గాలి, మురికి నీరు, చెడిపోయిన రోడ్లకు ఎవరు బాధ్యులో గుర్తుంచుకోండి. స్వచ్ఛమైన రాజకీయాలు చేయడం గురించి మాట్లాడుకుంటూ ఢిల్లీలో అతిపెద్ద కుంభకోణానికి పాల్పడింది ఎవరు? అనేది గుర్తుంచుకోండి' అని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు 13,766 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభం అయ్యింది. 70 నియోజకవర్గాల్లో వివిధ పార్టీల 699 మంది అభ్యర్థుల పోటీపడుతున్నారు. ఈ నేతల భవితవ్యాన్ని ఢిల్లీ ఓటర్లు తేల్చనున్నారు. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. పాలనా రికార్డు, సంక్షేమ పథకాలే ఆధారంగా వరుసగా మూడవసారి అధికారంలోకి రావాలని ఆశిస్తోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఈ ఎన్నికల్లో గెలిచి మళ్లీ అధికారంలోకి రావాలని ఆశిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు దేశ రాజధానిలో రాజకీయ ముఖచిత్రానికి కొత్త రూపురేఖలు ఇవ్వగలదని అంతా భావిస్తున్నారు.

# అక్రమిత కాశ్మీర్‌కు హమాస్




- అప్రమత్తం అయిన భారత్ నిఘా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్న పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇప్పుడు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అడుగుపెట్టబోతోందని ప్రచారం జరుగుతోంది. దీంతో భారత నిఘా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పీవోకేలో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరిట ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో హమాస్‌కు చెందిన సీనియర్ నేత ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటుచేశారు. దీనిలో ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, సీనియర్ నాయకులు కూడా పాల్గోనున్నారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దామి ప్రసంగించనున్నట్లు కరపత్రాలు, ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్నారు. అతడు కశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. జిహాదీ సంస్థలు తమ వాదనలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు దీనిని వాడుకోవచ్చు. మసూద్ అజర్ సోదరుడు తల్హాసైఫ్, అస్గర్‌ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు సభకు హాజరుకావచ్చని చెబుతున్నారు. ఈ సమయంలో భారత హోం మంత్రి అమిత్ షా మంగళవారం జమ్మూకశ్మీర్‌పై హైలెవల్ మీటింగ్‌ను నిర్వహించారు. అక్కడి భద్రతా పరిస్థితులను, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని ఆయన పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం వంటి అంశాలపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. కశ్మీర్‌లో వాహన తనిఖీలను కూడా తీవ్రతరం చేయాలని ఆదేశించారు. గతేడాది ఆగస్టులో హమాస్ నేతలతో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. ఖతార్ రాజధాని దోహా దీనికి వేదికైంది. 2018లో సైఫుల్లాను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అతడు సన్నిహితుడు.

# బంగారం ధరలు పరుగు



- రోజువారీగా వరుసగా పెరుగుదల
- ధర 86,240 రూపాయలకు చేరిక

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి.జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86,240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరిగింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్‌ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమనార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది. ఫిబ్రవరి 4న కిలో వెండి ధర లక్షా 6వేలు ఉండగా, ఫిబ్రవరి 5న 1000 రూపాయలు పెరిగి లక్షా 7వేలు పలికింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

గురువారం, 06 ఫిబ్రవరి 2025



# రోహిత్, కోహ్లీపైనే అందరి దృష్టి





- ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ లో రాణించేనా?
- తొలి వన్డేలో కీలక మార్పులు!
- కులదీప్ తుదిజట్టులో చోటు దక్కేనా?
- ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ నుంచి బుమ్రా ఔట్
- నేడు నాగ్‌పూర్ వేదికగా తొలివన్డే
- భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా భావిస్తున్న భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య తొలివన్డే గురువారం నాగ్‌పూర్? వేదికగా జరగనుంది. టీ20 సిరీస్‌ను 4-1తో నెగ్గిన టీమ్?ఇండియా వన్డేల్లో కూడా అదే ఆధిపత్యం చలాయించాలని కోరుకుంటోంది. అయితే టీ20ల కంటే భిన్నమైన బ్యాటింగ్ లైనప్‌తో వన్డేల్లో భారత జట్టు బరిలోకి దిగుతుండటం గమనార్హం. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు ఆటగాళ్ల ఫామ్, ఫిటినెస్‌పై ఈ సిరీస్ ద్వారా టీమ్‌మేనేజ్‌మెంట్ ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే ఈ సిరీస్‌లో అందరి దృష్టి నెలకొంది. గత నెలలో జరిగిన రంజీ ట్రోఫీలో కూడా ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విఫలమయ్యారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ, రోహిత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మాత్రమే వీరిద్దరూ ఆడారు. అందులో రోహిత్ రెండు అర్ధశతకాలు నమోదు చేయగా, కోహ్లీ విఫలమయ్యాడు. మళ్లీ ఇప్పుడు ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనే వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో ఆడనున్నారు. ఇప్పటికే టీ20ల నుంచి రిటైరైన రోహిత్, కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తమ వన్డే భవిష్యత్తుపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. శుభమన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. వికెట్ కీపర్ స్థానం కోసం కేఎల్? రాహుల్, రిషభ్ పంత్ మధ్య పోటీ నెలకొంది. పంత్ గైర్హాజరీలో 2023 వరల్డ్‌కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహించాడు. మిడిల్ ఆర్డర్‌లో కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం కోసం రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ మధ్య పోటీ నెలకొంది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని వన్డే జట్టులో కూడా చేర్చారు. కులదీప్, వరుణ్ చక్రవర్తి ఇద్దరిలో ఒకరికే తుదిజట్టులో చోటు దక్కవచ్చు. ఇక సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బౌలింగ్ బాధ్యతలు పంచుకోనున్నారు. బ్యాటింగ్ విభాగాన్ని పరిశీలిస్తే టీ20 సిరీస్ ఆడిన భారత జట్టుకు వన్డేల్లో ఆడనున్న భారత జట్టుకు అనేక మార్పులు ఉండగా, ఇంగ్లాండ్ మాత్రం ఒక్క జో రూట్ మినహా టీ20ల్లో ఆడిన బ్యాటర్లతోనే బరిలోకి దిగనుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా, నవంబర్‌లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ల్లో ఇంగ్లాండ్ ఓటమిపాలైంది. వికెట్ కీపర్ జేమీ స్మిత్ గాయం కారణంగా తొలి రెండు వన్డేలకు దూరం కానున్నాడు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు మ్యాచ్ ఆరంభం కానుంది. వెన్ను నొప్పికి గురైన స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇక అతడి ప్లేసులో ఇంగ్లాండ్‌తో 5 టీ20ల సిరీస్‌లు అద్భుతంగా రాణించిన.. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకున్నారు. ఈ మేరకు వరుణ్ చక్రవర్తిని భారత జట్టులోకి చేరుస్తూ బీసీసీఐ అధికారిక ప్రకటన చేసింది.వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న బుమ్రా.. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో చికిత్స పొందుతున్నాడు. అతడి ఫిట్‌నెస్‌పై బీసీసీఐ ఫోకస్ చేసింది. మరో వారం రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం తుది జట్టును బీసీసీఐ.. ఐసీసీకి అందజేయాల్సి ఉంది. మరి అప్పటిలోపైనా.. బుమ్రా అందుబాటులోకి వస్తాడా? లేదా? అన్నది ఉత్కంఠగా మారింది.ఇక ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన 5 మ్యాచుల టీ20 సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌తో అదరగొట్టాడు. ఏకంగా 9.85 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ముఖ్యంగా రాజ్‌కోట్ టీ20లో ఐదు వికెట్లు తీశాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. దీంతో అతడిని వన్డే సిరీస్‌కు కూడా ఎంపిక చేశారు. ఇంగ్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ ఈనెల 6న నాగ్‌పూర్ వేదికగా జరగనుంది. ఇప్పటికే భారత జట్టు నాగ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ ప్రారంభించింది.



## గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

- త్రిషను సత్కరించి అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

జూబ్లీహిల్స్ నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీమిండియా మహిళా క్రికెటర్ గొంగడి త్రిష మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా అండర్-19 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించిన త్రిష ను సత్కరించి అభినందించారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. అలానే ఆమెకు రూ. కోటి రూపాయల నజరానా ప్రకటించారు. భవిష్యత్ లో దేశం తరుపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ అండర్ 19 వరల్డ్ కప్ టీమ్ మెంబర్స్ అయిన, తెలంగాణ కు చెందిన ధృతి కేసరికి రూ.10 లక్షలు, హెడ్ కోచ్ నౌషీన్,ట్రైనర్ షాలినికి రూ.10 లక్షల చొప్పున నజరానాను ప్రకటించారు. ఈ టీ20 ప్రపంచక్ టోర్నీ ప్రారంభం నుంచి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో త్రిష క్రికెట్ అభిమానులను ఆకట్టుకోవడంతో పాటు.. టీమిండియా కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది. మలేషియా వేదికగా జరిగిన మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ కప్ లో భారత అమ్మాయిలు విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఫైనల్ లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి వరుసగా రెండో సారి ఛాంపియన్ గా నిలిచారు. ఈ కప్ సాధించడంలో గొంగడి త్రిష కీలక పాత్ర పోషించింది. బ్యాట్, బంతితో ఆల్ రౌండ్ షో చేసి ఆకట్టుకుంది. తుది పోరులో 33 బంతుల్లో 44 పరుగులతో నాటౌట్ గా నిలిచింది. బౌలింగ్ లోనూ 3 వికెట్లు తీసింది. మొత్తంగా ఈ టోర్నీలో 77.25 సగటుతో 309 పరుగులు చేసింది త్రిష. ఇందులో ఓ అజేయ శతకం కూడా ఉంది. బౌలింగ్‌లో 7 వికెట్లు తీసి ఆకట్టుకుంది. త్రిష బాదిన సెంచరీ ఈ టోర్నీ మొత్తానికే హైలైట్ గా నిలిచింది. జనవరి 28వ స్కాట్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో త్రిష ఈ శతకాన్ని నమోదు చేసింది. తద్వారా అండర్ 19 మహిళల ప్రపంచ కప్ చరిత్రలో సెంచరీ బాదిన తొలి బ్యాటర్ గా రికార్డు సృష్టించింది.



## రాహుల్ ద్రవిడ్ కారుకు రోడ్డు ప్రమాదం..

- గూడ్స్ ఆటో ఢీ కొన్న కారు

టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రయాణిస్తోన్న కారు, ఓ గూడ్స్ ఆటో ఢీ కొన్నాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం వల్ల.. ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోలో.. రోడ్డుపై ఆటో డ్రైవర్‌తో ద్రవిడ్ వాగ్వాదానికి దిగడం కనిపిస్తోంది. ఇది చిన్న ప్రమాదమే కావడంతో క్రికెట్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ప్రమాదానికి కారణం.. ద్రవిడ్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా లేదా ఆటో డ్రైవర్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. బెంగళూరులోని బిజీ ఏరియా కన్నింఘమ్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ లో ఆటో డ్రైవర్ వెనక నుంచి స్పీడ్ గా వచ్చి ఢీ కొట్టాడని, ద్రవిడ్ చెప్పినట్లుగా ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి 11 సెకన్ల వీడియో వైరల్ గా మారింది. వీడియోలో.. ద్రవిడ్ కారులో నుంచి దిగి.. తన కారుకు జరిగిన డ్యామేజ్ ను పరిశీలించి, అనంతరం డ్రైవర్ ను కన్నడ భాషలో ప్రశ్నిస్తున్నట్లుగా కనిపించింది. డ్రైవర్.. యాక్సిడెంట్ ఎలా చోటు చేసుకుందో వివరిస్తున్నట్లుగా కూడా ఈ వీడియోలో ఉంది. హై గ్రౌండ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జురిడిక్షన్ లో ఈ యాక్సిడెంట్ చోటు చేసుకుంది. కానీ ఇంకా దీనిపై అఫీషియల్ గా కంప్లైంట్ రిజిస్టర్ కాలేదని తెలిసింది. ప్రస్తుతానికి ద్రవిడ్ ఆటో డ్రైవర్ కాంటాక్ట్ నెంబర్ తీసుకుని, అక్కడి నుంచి వెళ్లిపోయారట. గతంలో (2018లో) రాహుల్ ద్రవిడ్, బెంగళూరుకు చెందిన ఓ సంస్థపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు సంస్థ తనను రూ.4 కోట్ల రూపాయల మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీ పలువురు స్పోర్ట్స్ పరన్స్ తో పాటు ఇతర సెలబ్రిటీలను మోసం చేసినట్లు వార్తలు రాగా.. వారిలో రాహులే మొదటగా బయటకు వచ్చి తాను మోసపోయినట్లు కంప్లైంట్ ఇచ్చినట్లు ఉంది.

## ఐసీసీ ర్యాంకుల్లో నెంబర్ 2 పొజిషన్‌కు అభిషేక్

- జెట్ స్పీడ్‌లో ఏకంగా 38 స్థానాలు దూసుకెళ్ళాడు

ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్?లో అదరగొట్టిన సన్?రైజర్స్ హైదరాబాద్? క్రికెటర్ అభిషేక్ శర్మ తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకెళ్లాడు. ఏకంగా 38 స్థానాలు ఎగబాకి రెండో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఐదో టీ20లో సెంచరీ సాధించిన ఈ యంగ్ ప్లేయర్?, 829 పాయింట్లతో ఈ ర్యాంక్?కు చేరుకున్నాడు. అయితే టాప్ పొజిషన్?లో మాత్రం 855 పాయింట్లతో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనసాగుతున్నాడు. ఇక తర్వాతి స్థానాల్లో తిలక్ వర్మ (803 పాయింట్లు), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) ఉన్నారు. ఇదిలా ఉండగా, తాజాగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా' నిలిచిన బౌలర్ వరుణ్ చక్రవర్తి కూడా ఐసీసీ ర్యాంకుల్లో టాప్ పొజిషన్?కు చేరుకున్నాడు. మూడు స్థానాలను మెరుగుపరుచుకుని మూడో ర్యాంక్‌ను సాధించాడు. అయితే ఈ లిస్ట్?లో వెస్టిండీస్? బౌలర్ అకీల్ హుసేన్ (707 పాయింట్లు) అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్ల పరంగా ఒకే పొజిషన్?లో ఉన్నప్పటికీ, కొద్దిపాటి తేడాతో రషీద్ రెండు స్థానంలో నిలిచాడు. ఇక 671 పాయింట్లను సాధించిన యంగ్ క్రికెటర్? రవి బిష్ణోయ్ ఈ ర్యాంకింగ్స్?లో నాలుగు ర్యాంకులను ఎగబాకి ఆరో ప్లేస్‌కు చేరుకున్నాడు. మరోవైపు టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను తాజాగా ఐసీసీ అప్‌డేట్ చేసింది. ఈ క్రమంలో బౌలింగ్ విభాగంలో భారత స్టార్ బౌలర్? జస్‌ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో బుమ్రతో పాటు రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. 745 పాయింట్లతో జడ్డూ తొమ్మిదో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.ఇక బ్యాటర్ల విషయానికొస్తే, ఇంగ్లాండ్? స్టార్ క్రికెటర్ జో రూట్ 895 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో కేవలం ఇద్దరు టీమ్?ఇండియా బ్యాటర్లు మాత్రమే ఉండటం గమనార్హం. యశస్వి జైస్వాల్ 847 పాయింట్లతో నాలుగో ప్లేస్?ను సాధించగా, 739 పాయింట్లతో రిషభ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు.



## టీమిండియాకు మరో వీరేంద్ర సెహ్వాగ్ దొరికాడు



- అభిషేక్ శర్మ సెహ్వాగ్ తరహాలోనే ఆడుతున్నాడు
- మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కితాబు

టీమిండియాకు మరో వీరేంద్ర సెహ్వాగ్ దొరికాడని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ మాజీ డాషింగ్ ఓపెనర్ తరహాలోనే ఆడుతున్నాడని, అతి త్వరలోనే అతను సెహ్వాగ్‌లా మూడు ఫార్మాట్లలో రాణిస్తాడని కొనియాడాడు. ఇంగ్లండ్‌తో ఐదో టీ20లో అభిషేక్ శర్మ(54 బంతుల్లో 7 ఫోర్లు, 13 సిక్స్‌లతో 135) విధ్వంసకర శతకంతో చెలరేగిన విషయం తెలిసిందే. తనకే సాధ్యమైన హిట్టింగ్‌తో విరుచుకుపడిన అభిషేక్ శర్మ 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ, 35 బంత్లోనే శతకం సాధించాడు. ఈ క్రమంలోనే టీ20ల్లో భారత్ తరపున అత్యధిక సిక్స్‌లు, వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన ఆటగాడిగా చరిత్రకెక్కాడు. దాంతో ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా అభిషేక్ శర్మ బ్యాటింగ్ గురించి మాట్లాడిన హర్భజన్ సింగ్.. అతని బ్యాటింగ్‌ను వీరేంద్ర సెహ్వాగ్‌తో పోల్చాడు. 'అభిషేక్ శర్మను త్వరలోనే మనం మూడు ఫార్మాట్లలో ఓపెనర్‌గా చూడబోతున్నాం. అతను టెస్ట్‌ల్లో కూడా దూకుడుగా ఆడగలడు. రంజీ ట్రోఫీలో పంజాబ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అభిషేక్ శర్మ తనదైన రోజున చెలరేగి మ్యాచ్ గమనాన్నే మార్చేస్తాడు. గతంలో వీరేంద్ర సెహ్వాగ్, వివ్ రిచర్డ్స్ ఇలానే దూకుడుగా ఆడేవారు. ప్రస్తుతం ట్రావిస్ హెడ్ కూడా ఇదే తరహా బ్యాటింగ్ చేస్తున్నాడు. త్వరలోనే అభిషేక్ శర్మ కూడా టెస్ట్‌ల్లో సెహ్వాగ్‌లా దూకుడుగా ఆడనున్నాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రత్యర్థుల నుంచి మ్యాచ్‌ను లాగేసుకునే సెహ్వాగ్ లాంటి ఆటగాడు జట్టుకు ఎప్పుడూ అవసరమే. అలాంటి సత్తా అభిషేక్ శర్మకు ఉంది.బ్యాటర్‌గానే కాకుండా అభిషేక్ శర్మ బౌలింగ్‌లోనూ రాణించగలడు. అతన్ని కలిసిన ప్రతీసారి నేను బౌలింగ్ గురించే మాట్లాడుతాను. ఎందుకంటే అతనిలో మంచి స్పిన్నర్ ఉన్నాడు. అతనికి ఇష్టమైన బ్యాటింగ్‌ను ఎలాగూ సాధన చేస్తాడు. ఆ విషయంలో అతనికి తిరుగులేదు. కానీ బౌలర్‌గా మాత్రం అతను చాలా ప్రాక్టీస్ చేయాలి. లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా ఎదిగే నైపుణ్యం అతనిలో ఉంది. కష్టపడే తత్వం కూడా ఎక్కువే కాబట్టి బౌలింగ్‌పై ఫోకస్ పెట్టాలని చెప్పాను.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

# కొంపముంచుతున్న ఏఐ

## •మాధవన్‌కు అనుష్క ఫోన్



వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ..

'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.

# హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2



'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయలు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

# ఒక్క కిస్ కోసం 37 టేక్‌లు




సినిమా కోసం నటీనటులు పడే కష్టం అంతా ఇంతా కాదు. ఎవరికి వారు తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలనే తాపత్రయంతో ప్రతి షాక్ కోసం ఎంతో శ్రమిస్తూ ఉంటారు. మూవీ విషయానికి వస్తే యాక్షన్ సీన్స్, సాంగ్స్ ఒక ఎత్తు అయితే.. రొమాంటిక్ సీన్స్ మరో ఎత్తు. ప్రెజెంట్ డేస్ లో రొమాంటిక్ సీన్స్ సినిమాపై ఎంత ఎఫెక్ట్ చూపిస్తాయో అందరికీ తెలిసిన విషయమే. ఇక నటీనటులు కూడా రొమాంటిక్ సీన్స్ విషయాల్లో కొంచెం అప్డేట్ అవుతూనే ఉంటున్నారు. ఒకప్పుడు రొమాన్స్ అంటే పూలు, కొండలు, పక్షులు ఇలా చూపించేవారు. కానీ ఇప్పుడు ముద్దు సీన్లలో కూడా రెచ్చిపోయి నటించేస్తున్నారు. అయితే ఓ యంగ్ స్టార్ హీరో మాత్రం ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. అతనే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్. కార్తీక ఆర్యన్ నటించిన సినిమాల్లో కాంచీ ది అన్‌బ్రేకబుల్ అనే మూవీ ఒకటి. మిష్టి ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది. సుభాష్ ఘాయ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2014లో రిలీజ్ అయ్యింది. దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, రిషి కపూర్ కూడా ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో ఈ మూవీ విషగేశాల గురించి నోరువిప్పాడు. కాంచీ మూవీ షూటింగ్ లోని ఓ ముద్దు సీన్ కోసం బాగా ఇబ్బందిపడ్డానని కార్తీక ఆర్యన్ చెప్పారు. డైరెక్టర్ ప్యాషనేట్ కిస్ కావాలని చెప్పారట.. కానీ తనకు కిస్ సీన్స్ లో యాక్ట్ చేసిన అనుభవం లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొన్నానని తెలిపారు. సీన్ విషయంలో డైరెక్టర్ కాంప్రమైజ్ కాకపోవడంతో.. ఆ ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఒకానొక సిచ్యుయేషన్ లో.. డైరెక్టర్ ని ముద్దు ఎలా పెట్టాలో కాస్త చూపిస్తారా అని అడగాలని కూడా అనుకున్నానాన్నారు. Advertisement అంతే కాకుండా కిస్సింగ్ సీన్‌లో మిష్టి కావాలనే తప్పులు చేసి ఉండొచ్చని కార్తీక్ సరదాగా జోక్ చేశారు. ఇక ఇప్పటికే కార్తీక్ ఆర్యన్ నటించిన సోనుకే టిటుకి స్వీటీ, లుకా చుప్పి, భూల్ భులయ్యా 2 లాంటి చిత్రాలు బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నాడు ఈ యంగ్ హీరో.

# త్వరలో ప్రేక్షకుల ముందుకు మంగళవారం-2




గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట. సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళు ్ళ ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656